స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు కీ.శ్రీ.కా : నెల్లూరు శ్రీరామమూర్తి

సమాచారం

సంపుటి : 78 సంచిక 21 25-5-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-






'కెవిపి అండ్ కో'గా కాంగ్రెస్!

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా చాలా మంది కాంగ్రెస్ వారికి ఆ భావనే కలగటం లేదు. కారణం కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ కార్యకలాపాలన్నింటికీ కె.వి.పి. రామచంద్ర రావు కేంద్ర బిందువు కావడం. రాష్ట్ర పరిపాలనకు గుండెకాయ వంటి సచివాలయంలో రాష్ట్రాధినేత ముఖ్యమంత్రి సి' బ్లాక్‌లో ఉంటారు. సచివాలయానికి ఎవరొచ్చినా అధినాయకుడ్ని దర్శించుకోవడం ఆనవాయితీ. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని దారులూ సి' బ్లాక్ వైపుకే వెళ్లేవి. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాత్రం ఈ ఆనవాయితీ మారింది. సచివాలయానికి వచ్చే వాళ్లు ముందుగా 'డి' బ్లాక్‌కు వెళ్లి ఆ తర్వాతే అవసరమైతే సి' బ్లాక్‌కు వెళ్లాల్సి వస్తోంది. శివాలయానికి వెళితే ముందుగా నందీశ్వరుడ్ని దర్శించుకున్నాకనే శివుడి దగ్గరకు వెళ్తారు. ఇప్పుడు సచివాలయంలో పరిస్థితి కూడా అచ్చం ఇలాగే ఉంది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ముఖ్యమంత్రిలో సగభాగంగా చెప్పబడుతున్న కె.వి.పి. రామచంద్ర రావు కార్యాలయం సచివాలయంలోని 'డి' బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంటుంది. వాస్తవానికి మరో ఇద్దరు ప్రభుత్వ సలహాదార్ల కార్యాలయాలు, ఒక మంత్రి కార్యాలయం కూడా ఇక్కడే ఉన్నప్పటికీ కెవిపి కార్యాలయం ముందు మాత్రమే రద్దీ ఉంటుంది. అప్పుడప్పుడు తొక్కిసలాట కూడా జరుగుతుంటుంది.

ఎవరైనా నేరుగా తనను కలిస్తే కెవిపిని కలసి రమ్మని ముఖ్యమంత్రి చెబుతుండడంతో సచివాలయానికి వెళ్లిన ప్రతి ఒక్కరూ అయన్ను దర్శించక తప్పడం లేదు.

కెవిపి పేరుకు ప్రభుత్వ సలహాదారే అయినా రాష్ట్ర ప్రభుత్వంలోని ఏ శాఖలో ఫైల్ అయినా తెప్పించుకుని చూసే అధికారం ఉంది. అలాగే ఆయన పిలిస్తే ఎంత పెద్ద అధికారి అయినా పరిగెత్తి రావాల్సిందే. ఇక మంత్రులు కె.వి.పి. కరుణా కటాక్ష వీక్షణాల కోసం పడిగాపులు పడుతుంటారు. ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ ఛైర్మన్లు సరే సరి. ఎన్టీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నపుడు నారా చంద్రబాబు నాయుడు అటు పార్టీ, ఇటు ప్రభుత్వ వ్యవహారాల్ని చక్కబెట్టేవారు. అప్పట్లో చంద్రబాబు నాయుడ్ని 'రాజ్యాంగేతర శక్తి'గా కాంగ్రెస్ పార్టీ విమర్శించేది. ఈ కారణంగా చంద్రబాబుకు రాష్ట్ర కర్షక పరిషత్ ఛైర్మన్ పదవిని కట్టబెట్టినా కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల చేత కోర్టులో కేసు వేయించి చంద్రబాబు పదవిని ఊడబెరికించారు. అప్పట్లో చంద్రబాబు నిర్వహించిన పాత్రనే ఇంచుమించుగా ఆ మాటకొస్తే కాస్తంత ఎక్కువగానే కెవిపి నిర్వహిస్తున్నారు. అయినా తెలుగుదేశం పార్టీ వారెవరూ కెవిపిని రాజ్యాంగేతర శక్తిగా విమర్శించకపోవడం ఆశ్చర్యం. కెవిపి లోపాయకారిగా తెలుగుదేశం సీనియర్ నాయకులకు అవసరమైన పనులు చేసి పెడుతున్నందు వల్లనే 'దేశం'వారి నోళ్లకు సీళ్లు పడ్డాయట. పాపం! తొమ్మిదేళ్లు అధికార మాంసం రుచి మరిగిన వాళ్లు కాబట్టి చచ్చో చెడో కెవిపిని ఆశ్రయించి దేశం నాయకులు కాలం వెళ్లబుచ్చుతున్నారు.



హైదరాబాద్ బ్రదర్స్‌గా పాపులా

తొరవ 16వ పేజీలో

తెలుగుదేశంలోనూ తలనొప్పులు!

ఈ నెల 27వ తేదీనాటికి తెలుగుదేశం పార్టీకి సరిగ్గా పాతికేళ్లు నిండుతున్నాయి. ఈ 25 ఏళ్లలో సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్నా కూడా పీత కష్టాలు పీతవన్నట్లు తెలుగుదేశం పార్టీలో కూడా భరించలేని తలనొప్పులున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు తప్పి కన్నులొట్టపోయి యాభై సీట్లకు మాత్రమే పరిమితమైన తెలుగుదేశం తమ ప్రత్యర్థులు ఎమ్మెల్యేలుగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిలను నియమించారు. ఇందులో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక నాయకులు కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన మూడేళ్ల నుంచీ పార్టీ పరంగా నియోజకవర్గాల బరువు బాధ్యతల్ని ఇన్‌చార్జిలే చూసుకుంటున్నారు. ఈ కారణంగా 2009 సంవత్సరంలో జరగనున్న శాసనసభ సాధారణ ఎన్నికల్లో ప్రస్తుతం ఆయా నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా ఉన్న వారికే టిక్కెట్లు కేటాయిస్తున్నట్లు ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. దీంతో దాదాపు 240కు పైగా శాసనసభ నియోజకవర్గాలకు అభ్యర్థులు ఖరారైనట్లయింది. ఒకవేళ ఉభయ కమ్యూనిస్టులతో ఎన్నికల పొత్తు కుదిరే పక్షంలో ఇందులో సుమారు 50కు పైగా స్థానాల్ని తెలుగుదేశం వదులుకోవాల్సి వస్తుంది. ప్రస్తుతం శాసనసభలో ఉన్న ఎమ్మెల్యేలకు ఎలాగూ టిక్కెట్లు ఇస్తారు కాబట్టి ఇకపై కొత్తగా టిక్కెట్టు ఆశించే పరిస్థితి లేదన్న విషయం స్పష్టమైపోయింది. దీంతో కొత్తగా పార్టీ టిక్కెట్లు ఆశిస్తున్న వారు ముఖ్యంగా యువతరం తీవ్ర నిరాశా నిస్పృహలకు గురవుతోంది. ఓటర్లలో అత్యధిక శాతం యువతరం ఉండడం వల్ల అన్ని పార్టీలు కూడా యువకులపై దృష్టిపెడుతున్న ఈ సందర్భంలో ఇటువంటి భావన రావడం అధిష్టానానికి తలనొప్పిగా మారింది. ఈ నెల 27న తిరుపతిలో ప్రారంభం కానున్న మహానాడులో ఈ విషయమై ప్రత్యేకంగా చర్చించి అనుమానాల్ని నివృత్తి చేయాలని పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఈ మేరకు పార్టీ సమావేశాల్లో యువతకు 40 శాతానికిపైగా పార్టీ టిక్కెట్లు కేటాయిస్తామని హామీ ఇస్తూ ఒక తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టాలని పార్టీ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇదేగనక జరిగితే ప్రస్తుతం ఇన్‌చార్జిలుగా ఉన్న వారికి, కొత్తగా టిక్కెట్లు ఆశిస్తున్న వారికీ మధ్య ఆధిపత్యపోరు మొదలై పార్టీలో రావణ కాష్ఠమవుతుం

తొరవ 14వ పేజీలో

25ఏళ్ల తెలుగుదేశం పార్టీలోనూ భరించలేని తలనొప్పులున్నాయి. 2009 ఎన్నికలకు పార్టీ టిక్కెట్లు ఆశిస్తున్న యువతరంలో తీవ్ర నిరాశ, నిస్పృహలున్నాయి. నియోజక వర్గాల ఇప్పటి ఇన్‌ఛార్జిలకే రేపటి ఎన్నికలలో టిక్కెట్లు ఇస్తామని చంద్రబాబు ప్రకటించడమే దీనికి కారణమనవచ్చు.



70 ఏళ్ల క్రితం ఈ వారం

అమెరికాలో మద్యపాన నిషేధం

మద్యపానాన్ని తొలగించాలని యునైటెడ్ స్టేట్స్‌లో తీవ్రమైన ప్రచారాన్ని ప్రభుత్వంవారు గావించుచుండగా మద్యపానీయములను తయారు చేయువారు మద్యపానమును నిలబెట్టుటకు వ్యతిరేక ప్రచారము చేయ ఏర్పాటు గావించుచున్నారు.

60 కోట్లు ధర్మము చేసిన రాక్‌ఫెల్లరు నిర్యాణము

అమెరికా కుబేరుడని ప్రఖ్యాతి చెందిన రాక్‌ఫెల్లరు 23తేది దివంగతు

25-5-1937

పేజీలు: 8 వెల: 0-1-0

లైరి. వీరు 1839 జన్మించిరి. 1855లో ఒక గుమస్తా వుద్యోగము నందు చేరి ఆ తర్వాత వ్యాపారములో కోట్లు గడించెను. 60 కోట్లకు మించిన దాన ధర్మము గావించెను.

జస్టీసు పార్టీ విరమించదు

జస్టీసు పార్టీ విరమించుచున్నదనియు, పేరు మార్చుచున్నారను వార్తలు నిరాధారము అనియు, వీటిని గూర్చి జస్టీసు పార్టీ చర్చించి వుండలేదనియు, ఉదక మండలము నుండి బొబ్బిలి రాజా ప్రకటించిరి.

కాంగ్రెసుకి ప్రభుత్వ ప్రచారము

కాంగ్రెస్ పార్టీవారు మంత్రి పదవులను స్వీకరించక హామీలను కోరిన విషయము గురించియు, గవర్నరు చట్ట ప్రకారము ఈ హామీని ఇవ్వజాలడనియు, కాంగ్రెసు వారు వుద్దేశ్య పూర్వకముగా మంత్రి పదవులను నిరాకరించిరనియు, ఇట్లు జేయుట తప్పనియు తెలుపుచు మద్రాసు ప్రభుత్వంవారు కరపత్రములను వివిధ భాషలలో అచ్చొత్తించి పంపిరనియు, ఆయా జిల్లా కలెక్టరులు ప్రచారమును చేయవలసినదిగా గవర్నరు గారి సెక్రటరి తెలిపియున్నారనియు తెలియుచున్నది.

కాంగ్రెస్ భవిష్యత్తేమిటి?

కష్టాలెప్పుడూ కూడబలుక్కున్నట్లు, ఒక్కసారిగా వస్తాయి. వ్యక్తులైనా, ప్రభుత్వాలైనా అది తప్పదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడటువంటి పరిస్థితే ఎదుర్కొంటున్నది. ఒకేసారి మూడు ఉపద్రవాలు ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాకిస్థాన్ ప్రేరేపిత తీవ్రవాద ముష్కరులు హైదరాబాద్ పాతబస్తీలోని చారిత్రాత్మక మక్కా మసీదులో జరిపిన బాంబు పేలుళ్ల మొదటిది. మత కల్లోలాల ద్వారా ప్రజలలో అశాంతి రెచ్చగొట్టి, అరాచకత్వాన్ని సృష్టించడం వీరి లక్ష్యం. అందువల్లనే ముస్లింలు పరమ పవిత్రంగా భావించే మక్కా మసీదులో, శుక్రవారం పూట, నమాజు జరిగే సమయంలో బాంబులు పేల్చారు. వేలాది మంది గుమికూడే ఇటువంటి చోట్ల విధ్వంసకారుల దుశ్చర్యలను ముందుగా పసిగట్టి నివారించలేక పోయిన ఇంటెలిజెన్స్ యంత్రాంగాన్ని నిందించడం చాలా సులభం; కానీ ఆ పని చేయడం చాలా చాలా కష్టమైన పని. ఇటువంటి మసీదుల లోకి వచ్చిపోయే వారిని భద్రతా పరంగా శోధించడానికి, మెటల్ డిటెక్టర్ల వంటివి పెట్టి పరీక్షించడానికి మత పెద్దలు అంగీకరించరు. తమ ప్రార్థనా స్థలాలలోకి పోలీసులు అడుగు పెట్టడానికి లేదని ఆంక్షలు పెడుతున్నారు. కానీ బాంబు పేలుళ్ల వంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రం, ప్రభుత్వం చేత కాని తనం అని నిందిస్తూ ఉంటారు. అయితే ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం కూడా ఈ విషయంలో సమర్థవంతంగా పని చేసిందనే భావించాలి. దుర్ఘటన జరిగిన వెంటనే రెచ్చిపోయిన అల్లరి మూకలను అదుపు చేయడంలో ఏ మాత్రం అశ్రద్ధ చూపి ఉండినా ఈ పాటికి హైదరాబాద్‌తో పాటుగా రాష్ట్రంలోని పలు పట్టణాలు, నగరాలు కర్ఫ్యూ పడగ నీడన భయం బ్రతుకు కొనసాగించవలసి వచ్చేది. అకస్మాత్తుగా, ఎవరూ ఊహించని రీతిలో ఇంత ఉత్పాతం జరిగినా పోలీస్ అధికారులు సమయ స్ఫూర్తితో వ్యవహరించి, అన్ని శక్తులూ సమీకరించుకుని, అల్లరి మూకలను నియంత్రించగలిగారు. మరొక పక్క ప్రాణాలకు తెగించి, పేలకుండా మిగిలిపోయిన బాంబులను నిర్వీర్యం చేశారు. నిజంగా ఒళ్లు గగుర్పొడిచే సాహసమది. బాంబు డిస్పోజల్ స్క్వాడ్ అధికారులను ఈ విషయంలో ఎంత అభినందించినా తక్కువే అవుతుంది.

ఇదే సమయంలో మాదిగ దండోరా నాయకుడు మంద క్రిష్ణ మాదిగ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడం దురదృష్టకరమైన విషయం. మంద క్రిష్ణ మాదిగకు అనుచరులు, అభిమానులు ఎక్కువ. ఆయన కోసం ఏమి చేయడానికైనా వారు సిద్ధం. హింసకు కూడా వెనుకాడని తత్వం. అందుకు తగినట్లే ఆయన దీక్ష మొదలు పెట్టిన నాటి నుంచి రాష్ట్రంలోని పలుచోట్ల బస్సులు తగలబడి పోతున్నాయి. పలు రకాల విధ్వంసకర కార్యకలాపాలు నడుస్తున్నాయి. వీటిని అరికట్టడం, అదుపు చేయడం అంత సులభమైన విషయం కాదు. చాలా సున్నితంగా, సంయమనంతో వ్యవహరించక తప్పదు. ఏ మాత్రం తొందర పడినా అది గ్రామాలలో, పట్టణాలలో కులాల మధ్య చిచ్చుగా పరిణమించే ప్రమాదం ఉంది.

ఈ చికాకులు చాలవన్నట్లు, గత నెల రోజులుగా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న భూపోరాట ఉద్యమం ఊపందుకున్నది. రాష్ట్రంలోని అన్ని పట్టణాలలో సిపిఎం కార్యకర్తలు పేదలను రెచ్చగొట్టి భూఆక్రమణలను ప్రోత్సహిస్తున్నారు. దానివల్ల రాష్ట్రంలో పలుచోట్ల శాంతి భద్రతల సమస్య తలెత్తుతున్నది. దాన్ని నివారించవలసిన బాధ్యత కూడా పోలీసులదే కావడం గమనార్హం. అది కూడా సున్నితమైన సమస్యే. తినడానికి తిండి, ఉండడానికి గూడులేని నిరుపేదలు కోరుతున్నది చాలా న్యాయమైన కోరిక. తమ కంటూ ఒక స్వంత ఇల్లు కోరుకోవడం ఎంత మాత్రం తప్పుకాదు. ఖాళీగా ఉన్న లేదా సంపన్నుల కబ్జాలలో ఉన్న ప్రభుత్వ భూమిలో నాలుగడుగుల గుడిసె వేసుకోజూడడం దేశ ద్రోహ నేరమేమీ కాదు. ప్రతి పౌరుడికీ ఉండడానికి నివాసం చూపించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. ఆ బాధ్యతలో ప్రభుత్వం విఫలమైందని చెప్పలేము కానీ, అందరి ఆశలు తీర్చడం మాత్రం దాని తరం కావడం లేదన్నది నిజం. పేదలలో ఉన్న ఈ కోరికను ఆసరాగా తీసుకుని రాజకీయ పంట పండించుకోవడానికి సిపిఎం నేతలు ప్రయత్నిస్తున్నారు. దానితో పోలీస్ మీదా, ప్రభుత్వం మీదా విపరీతమైన ఒత్తిడి పడుతున్నది.

ఇటువంటి సందర్భాలలోనే ప్రభుత్వాల సమర్థత వ్యక్తం అయ్యేది. ఒత్తిడితో అసహనానికి లోనుకాకుండా, అన్ని సమస్యలను సంయమనంతో ఎదుర్కొని, శాంతి భద్రత నిర్వహణలో సఫలం కావాలని; ప్రజల జీవితాలలో అశాంతి రేగకుండా చూడాలని కోరుకుంటున్నాము.

50 ఏళ్ల క్రితం ఈ వారం

ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు కన్నుమూత "గుండు దెబ్బకు జంకి లేదన్నా- చొక్కా తీసి - గుండె దానికి పందెమిడినన్నా" - జమీన్‌రైతు. గుండు దెబ్బకు జంకని గుండెకాయ యిందు దెబ్బకు జంకిందా?- శివారెడ్డి

దాదాపు 40 సంవత్సరాలు ఆంధ్ర రాజకీయాలలో బ్రహ్మాండమైన శక్తిగా, ఆంధ్రుల అభిమాన ఆరాధ్య నాయకుడిగా వుండిన ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులుగారు ఒంగోలు నుండి హైదరాబాదుకు కారు ప్రయాణంలో వడదెబ్బ తగిలి మే 2తేది నుండి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స

24-5-1957

పేజీలు: 12 వెల: 13పైసలు

పొందుతూ 20తేది సాయంత్రం 7.35 గంటలకు శాశ్వతంగా కన్నుమూశారు. అంత్య ఘడియలలో శ్రీబెజవాడ గోపాల రెడ్డి, వల్లూరు బసవరాజు, అల్లూరు సత్య నారాయణరాజు, పంతులు గారి రెండవ కుమారుడు హనుమంతరావు దగ్గర వుండినారు. 21తేది ఉదయం 8గంటల నుండి సా.3.45 వరకు గాంధీభవన్‌లో పంతులుగారి భౌతికకాయాన్ని వుంచి - హైదరాబాద్ ముఖ్య వీధులగుండా నాలుగు మైళ్ల భౌతికకాయం అమర్చిన రథం వేనకు వేలు జన నివాళితో సాగిపోయింది. "తనది అనదగిన వండపొయ్యి, పండపంచలేక, రేపు అన్న మాట జీవిత జ్ఞయంలో కనుపించక, ముప్పయి సంవత్సరాల దేశదిమ్మరి రాజకీయ జీవితాల్ని గడిపి, కార్యదీక్షలో ప్రపంచాన్ని దాటుకున్న వ్యక్తి శ్రీ ప్రకాశం పంతులుగారు" - వెన్నెలకంటి రాఘవయ్య. ధనము లేక, పలుకుబడి గల బంధు వర్గం లేక ఏ గాలికాచాపనెత్తగల కుట్ర కుయుక్తులెట్టివేం తెలియ; హైకమాండు అనబడే ఢిల్లీ కాంగ్రెస్ అధినేతల అండ అంతకు ముందే లేక రెండు మార్లు విస్తారమైన రాష్ట్ర ముఖ్యమంత్రిత్వాన్ని సంపాదించడగలగడం ప్రకాశం వంటి పుట్టు పౌరుషవంతులకు సాధ్యమైంది గాని సామాన్య మానవమాత్రుల కది అందని ద్రాక్షపండు.

మహిళను రాష్ట్రపతి చేయండి

దేశ రాష్ట్రపతి ఎన్నిక సమీపిస్తున్న కొద్దీ రంగంలో పలువురు కనిపిస్తున్నారు. దేశంలో అత్యధికులు స్త్రీలున్నా వారెవ్వరూ దేశాధ్యక్ష స్థానంలో చూడలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలైనా అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోతున్న మహిళను విస్మరించడం విజ్ఞత కాదు. 150 ఏళ్ల క్రితం ప్రథమ స్వాతంత్ర్య పోరాట యోధురాలుగా ఝాన్సీ లక్ష్మీబాయిని కీర్తించిన మనం, గాంధీజీ బాటలో సాగిన దుర్గాబాయి, అరుణా అసఫాలీ వంటి ఆణిముత్యాలెందరో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. జిల్లాలో పొణకా కనకమ్మ నిర్వహించిన పాత్రను ఎంత చెప్పుకొన్నా తక్కువే. ఇప్పటికైనా రాజకీయ నాయకులు చేసిన తప్పును గ్రహించి ఓ మహిళను రాష్ట్రపతి పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి.

నెల్లూరు పి.అరుణకుమారి

మాయావతి అద్భుత ప్రయోగం

మాయావతి నేతృత్వంలో ఉత్తర ప్రదేశ్‌లో ఏర్పడ్డ దళిత - బ్రాహ్మణ రాజకీయ కూటమి ఒక అద్భుత ప్రయోగం. దీనివల్ల రాజకీయ ప్రయోజనాలే గాక సాంఘిక సమానతలు ఏర్పడతాయి. నిమ్న, అగ్ర కులాలనే అనాగరిక మనస్తత్వాన్ని అధిగమించడానికి ఇటువంటి కూటములు ఎంతగానో ఉపయోగపడతాయి. కాని దళిత ప్రయోజనాలు విశాల దృక్పథంతోనే సాధ్యమనే నిజాన్ని గ్రహించినందువల్లే మాయావతి ఈసారి ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ ప్రయోగం దేశ వ్యాప్తంగా ఆచరణలో పెడితే బాగుంటుంది.

నెల్లూరు వి.సుబ్రహ్మణ్యం

జనవాణి

ముఖ్యమంత్రి మారాలి

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ద్వేషంతో విషం కక్కుతున్నాయి తప్ప రాష్ట్రాభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు ఆచరణీయమైన సలహాలు ఇవ్వడం లేదు. వారి విమర్శల్లో అధికార దాహం తప్ప మరొకటి కానరావడం లేదు. అలాగని కాంగ్రెస్‌పై ప్రజలు పూర్తి విశ్వాసం కల్గి వున్నారని చెప్పలేం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేస్తున్నప్పటికీ, వీటి అమలులో వైఫల్యాలను ప్రజలు జాగ్రత్తగా గమనిస్తున్నారు. దీనికంతటికీ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణే కారణం. రాజశేఖర్‌రెడ్డి అహంభావం మాని ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు పునరంకితం కావాలి.

కావలి ఎం.కరుణాకర్

అల్లూరు రద్దు... వద్దు

అరవయ్యవ దశకంలో అల్లూరు నియోజక వర్గాన్ని ఏర్పాటు చేశారు. బసాళిరెడ్డి శంకరయ్య, రేబాల దశరథ రామిరెడ్డి, గ్రద్దలూరు సుందరరామయ్య, బెజవాడ పాపిరెడ్డి, జక్కా వెంకయ్య, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి వంటి మహామహులు ఎమ్మెల్యేలుగా పని చేసినా ఇప్పుడిప్పుడే అభివృద్ధి పనులు మొదలయ్యాయి. ఇటువంటి పరిస్థితుల్లో మెట్ట నియోజకవర్గం కావలిలోకి తీసుకెళ్లి అల్లూరును కలపడం ఏ మాత్రం బాగోలేదు. భాగోళికరీత్యా ఈ మార్పు సహేతుకం కాదు. ఈ విషయమై అల్లూరీయులంతా ఆందోళన చేయక తప్పదు.

అల్లూరు దొగిపర్తి సత్యం

పేలుళ్ల దోషులను పట్టుకోండి

హైదరాబాద్‌లోని చరిత్రాత్మకమైన మక్కా మసీదులో శుక్రవారం ప్రార్థనలు చేసుకొంటున్న వేలాది ముస్లింలను లక్ష్యం చేసుకొని తీవ్రవాదులు పాల్పడిన పేలుళ్లకు అమాయకులు బలయ్యారు. తీవ్రవాదులు పెట్టిన బాంబుల్లో రెండు మాత్రమే పేలడం వల్ల పెను ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నగరం, ప్రత్యేకించి పాత బస్తీలో అడపాదడపా చిన్న చిన్న ఘటనలు మినహా గత పదిహేను సంవత్సరాలుగా ప్రశాంతంగా వుంది. బాంబు పేలుళ్ల తర్వాత గతంలోలా కాకుండా పాతబస్తీలోని ముస్లింలు సంయమనం చూపారు. ఈ వ్యవహారంలో చక్కని దార్శనికతో నిందితులకు శిక్ష పడేలా ప్రభుత్వం ప్రయత్నించాలి.

నెల్లూరు షేక్ నసీన్

నెల్లూరు ముచ్చట్లు

[illegible]

నారు కృష్ణయ్య రౌడీయిజం

సిఐటియు జిల్లా కార్యదర్శి నారు కృష్ణయ్య దౌర్జన్యాలకు అడ్డూ అపు లేకుండా పోయింది. లారీ వర్కర్స్ యూనియన్ నాయకుడు దయాకర్‌ను ఇటీవల సిఐటియు కార్యాలయంలో ఆయన చావగొట్టిన విషయం చర్చనీయాంశమయ్యింది. సిఐటియు కార్యాలయంలో రౌడీదర్బార్లు నిర్వహించడం నారు కృష్ణయ్య విధుల్లో అతి ముఖ్యమైనది. భూ వివాదాల పరిష్కర్తగా ఆయన కోట్లు గడించాడని ప్రతీతి. గతంలో మార్కెట్ నాగేశ్వరరావు ఇటువంటి దర్బార్లు నిర్వహించి పార్టీని భ్రష్టు పట్టించడంతో సిపిఎం ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. తనను నారు కృష్ణయ్య చావబాదిన విషయాన్ని దయాకర్ పార్టీ సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య, భానురాజు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర కమిటీకి ఫిర్యాదు చేశారు. దయాకర్ బ్రాహ్మణుడు కాబట్టి నారు కృష్ణయ్య ఈ దాడికి తెగబడినట్లుంది. నారు కృష్ణయ్యకు జక్కా వెంకయ్య మద్దతుదారు. మరి భానురాజు ఈయనపై ఎటువంటి చర్యలు తీసుకోగలరన్న సంశయం సిఐటియు కార్మికుల్లో వుంది.

కోటంరెడ్డి శీనయ్య గొంతు నులిమేశారు

నెల్లూరు నగర రాజకీయాల్లో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిది విలక్షణ శైలి. నిరంతరం కార్యకర్తల మధ్య వుంటాడు కాబట్టి ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా అది విజయవంతమవుతుంది. శీనయ్య కాంగ్రెస్‌వాది. కాని కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాల్లో ఒత్తిడిని తట్టుకోలేక తెలుగుదేశం పార్టీలోకి వెళ్లి ఆనం సోదరుల్లో ఒకడైన జయకుమార్ రెడ్డిని ఓడించి కౌన్సిలర్ అయ్యాడు శీనయ్య. మళ్లీ శీనయ్య గెలుస్తాడన్న భయంతో ఎమ్మెల్యే ఈ డివిజన్‌ను మహిళకు రిజర్వు చేసినా భార్య సంధ్యను గెలిపించుకోగలిగాడు. తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయాక ఓడిన ఎమ్మెల్యేలంతా ఇళ్లు దాటి బయటకు రాని రోజుల్లో నగరంలో గ్యాస్ ధరల పెంపు, పరిటాల రవి హత్యా రాజకీయాలు, విద్యుత్ వుద్యమంలో గట్టిగా పనిచేశాడు. అటువంటి శ్రీనివాసులు రెడ్డి గతవారంలో జరిగిన పార్టీ కార్యవర్గ ఎన్నికల్లో నెల్లూరు నగర అధ్యక్ష పదవికి పోటీ పడ్డాడు. పెద్దగా జన బలం లేకపోయినా ధన బలం కల్గిన కిలారి వెంకటస్వామి నాయుడుని చంద్రమోహన్ రెడ్డి ఈ పదవిలో కూర్చోబెట్టాడు. ఈ సందర్భంగా తెలుగు యువత పదవి ఇచ్చినా తీసుకొంటానని శీనయ్య పత్రికల వారికి చెప్పి పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించాడని సంజాయిషీ కూడా అడగకుండా సస్పెండ్ చేసి పారేశారు తెలుగు నాయకులు. ఎందుకంటే నగరంలో తెలుగుదేశం పార్టీని ఆ పార్టీ నాయకులే పథకం ప్రకారం ధ్వంసం చేసుకొంటున్నారు. మహానాడు ముగిశాక శీనయ్య, పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడ్ని కలవాలనుకొంటున్నాడు. శీనయ్య పార్టీ పరంగా మహాపరాధమేదీ చేయలేదు కాబట్టి ఈ సస్పెన్షన్ ఎత్తివేయడం ఆ పార్టీకే మేలు.

పాతకాపులకే తెలుగుదేశం సారథ్యం!

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ముచ్చటగా మూడోసారి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు రెండోసారి ఛాన్స్ ఇచ్చారు. వీరిరువురి ఎన్నిక ఏకగ్రీవంగా జరగడం విశేషం.

బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండం

జొన్నవాడ కామాక్షమ్మ బ్రహ్మోత్సవాలు ఈనెల 7 నుంచి 17తేది వరకు బ్రహ్మాండంగా జరిగాయి. వేలాది మంది భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించారు. సన్నపురెడ్డి వేణుగోపాలరెడ్డి దేవస్థానం ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించాక భక్తుల సహకారంతో 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేయించారు. జొన్నవాడ వచ్చే భక్తులు ఏ మాత్రం ఇబ్బంది పడకుండా మరిన్ని సౌకర్యాలు మెరుగు పరుస్తున్నాడు. దీని మూలంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా బ్రహ్మోత్సవాల్లో అమ్మవారి హుండీ ఆదాయం 12లక్షలకు చేరుకొంది. కామాక్షమ్మ చాలా రోజుల తర్వాత తనకు సేవ చేసే భక్తుడిని పాలకవర్గం ఛైర్మన్‌గా నియమించుకొన్నట్లుంది.

స్వర్ణభారత్‌లో వెంకయ్య

జాతీయ రాజకీయాల్లో నిత్యం బిజీగా వుండే వెంకయ్యనాయుడు ఏ మాత్రం తీరిక దొరికినా వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు విచ్చేస్తారు. 22తేది ట్రస్ట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ మూడేళ్ల పాలనలో కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమయ్యిందన్నారు. మన్మోహన్‌సింగ్ ఇప్పటి వరకు ప్రధానులుగా వ్యవహరించిన వారిలో బలహీనుడని వెంకయ్యనాయుడు విమర్శించారు. ట్రస్ట్ నిర్వహించిన బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు వెంకయ్యనాయుడు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు.

చైనాలో ఎంబిబిఎస్

పద్మావతి ఆన్‌లైన్ డాట్ కామ్ ద్వారా చైనాలోని జెంగ్‌జూ యూనివర్శిటీలో యువతీ యువకులు ఎంబిబిఎస్ చదివే అవకాశం కల్పిస్తుంది నెల్లూరులోని ఎవిలిన్ హోప్ సంస్థ. ఇక్కడి ఎంబిబిఎస్ ఫీజులకు భయపడేవారు ఎవిలిన్‌ను సంప్రదించవచ్చు.

అంతా చెత్తమయం

కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పది రోజుల పాటు సమ్మె చేయడంతో నెల్లూరు నగరం చెత్తమయమయ్యింది. ఇక్కడ, అక్కడ అనేలా లేకుండా అంతా చెత్త పేరుకుపోవడంతో రోడ్లు పగలే ఎండల్లోనూ దోమలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గబ్బుకు ముక్కుపుటాలదిరి పోతున్నాయి. నెల్లూరు కార్పొరేషన్‌లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు జీతాల రూపంలో కోటి 30 లక్షల రూపాయలు చెల్లించాలట. కొందరికి ఏడు నెలలు, మరికొందరికి మూడు నెలలుగా జీతాలు లేవు. జీతం ఇవ్వకుండా పనిచేయమంటే ఎవరు చేస్తారు? 23తేది సిబ్బంది సమ్మె విరమించినా నగరంలో పేరుకపోయిన చెత్త ఎత్తను కచ్చితంగా వారం పట్టేట ట్లుంది.

బొల్లినేని హాస్పిటల్ సప్తమ వార్షికోత్సవం

అనతి కాలంలోనే ప్రజాభిమానాన్ని ప్రోగుచేసుకొన్న నెల్లూరు బొల్లినేని హాస్పిటల్ సప్తమ వార్షికోత్సవం జూన్ 1తేది సిపిఆర్ కళ్యాణ మండపంలో జరుగుతుంది. ఈ వేడుకలకు కేంద్రమంత్రి దాసరి నారాయణరావు, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, కలెక్టర్ సతీమణి పద్మావతి రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య, బొల్లినేని శీనయ్య, ప్రఖ్యాత హృద్రోగ నిపుణుడు డాక్టర్ బి.భాస్కర్‌రావు ముఖ్య అతిథులుగా విచ్చేస్తారు.

బంగారం స్పెషల్ ఆఫర్

916 హాల్‌మార్క్ బంగారు ఆభరణములపై
సవరకు రూ. 400 తగ్గింపు
గ్రాముకు రూ. 50 తగ్గింపు

గోల్డ్ ప్యాలెస్
100% BIS 916 HALLMARK SHOW ROOM
[illegible]
ఫోన్: 2331133, 2327611, 2331564.

చైనాలో ఎం.బి.బి.యస్
చివరి 4 సీట్లు మాత్రమే
మొట్టమొదటి భారతీయ డాక్టర్లు ZHENGZHOU యూనివర్సిటీ ద్వారా వస్తున్నారు.
మీరు డాక్టర్లు కావాలనే కలని నిజం చేసే చైనా యూనివర్సిటీ
వివరములకు: ఎవిలిన్ హోప్
26-3-188, 3వ వీధి, లక్ష్మీ నరసింహాపురం, పొదలకూరు రోడ్డు, నెల్లూరు - 524 003
ఫోన్: 0861-6452672, 9885207589

hp invent COMPAQ
SIZZLING SUMMER "Student offer"
Just Get Student ID... *Grab Amazing Gifts



Buy a Hp pavilion PC
Get Gifts & Upgrades upto Worth Rs. 10,000/-*
Buy a Compaq/ hp Laptop Get Gifts upto Worth Rs. 15,000/-*
LIMITED PERIOD OFFER
*COST to COST Sale
*All New Ranges
*LOAN on PHONE
Student PC Starts form Rs.17,990/-*
Student Laptop Starts From Rs.25,990/-*
* Conditions Apply
S.V.Technologies Nellore
Cell: 3295371/ 93937-75765
*Hurry.... VISIT For LIVE DEMO

OZONE TECHNOLOGIES
COMPANY SPONSORED WITH TRAINING & 100% PLACEMENT IN TOP 18 MNC'S
• SAP
• DOT NET
• JAVA /J2EE
• TESTING TOOLS
WALK IN
B.A, B.Com, B.Sc., B.Tech, M.C.A., M.B.A., Fresh Graduates to join
WORRY FOR JOB!!!
HURRY UP
JOBS IN 18 MNC'S AND IN NELLORE
Akkannavari Street
Near Post Office
Fathekhanpet
Nellore - 524 003
Ph: 99632 95474
99085 01444

CENT PERCENT FIRST CLASSES WITH 90% DISTINCTIONS
439 443 449 464 467 468 487 491 493 494 498
565 558 554 552 547 546 536 536 532



MODERN SCHOOL
A SCHOOL OF STYLISH ENGLISH
Saraswathi Nagar, :: Nellore - 524 002. Phone: 2327788, 2318877



Children may opt to select IAS, IPS, IIT, EAMCET, AIEEE, G.MAT or LAWCET IN THEIR FUTURE.
BUT
TO ACHIEVE THEIR GOALS
Children required Basic Foundation in a high standard school
THAT IS MODERN SCHOOL
ALL AT ONE CAMPUS
Serene Environment - Pleasant Atmosphere
Dedicated Teachers - Well Equipped Lab and Library
Latest Teaching Aids - Outdoor and Indoor Games
Modern Techniques - Cultural and Literary Activities and so on.
ADMISSIONS STARTED PLAY CLASS TO TENTH CLASS
503 503 506 506 510 512 517 519 520

ఉత్తరక్రియలు




శ్రీ మోడెం శ్రీనివాసులురెడ్డి గారు
(స్వర్గీయ మోడెం రాధాకృష్ణారెడ్డి గారి రెండవ కుమారుడు)

మా సోదరుడు
శ్రీ మోడెం శ్రీనివాసులురెడ్డి గారు
16.05.2007 తేది బుధవారం స్వర్గస్తులైనారు. వారి ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

పెద్దకర్మ
26.05.2007 తేది శనివారం
నెల్లూరు జిల్లా కోవూరు, పడుగుపాడులోని మా స్వగృహం నందు జరుగును.
బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

ఆశ్రునయనాలతో...
మోడెం కోటారెడ్డి
మరియు కుటుంబ సభ్యులు
ఎస్.వి.ఫిల్లింగ్ స్టేషన్, పడుగుపాడు

గమనిక : సమయాభావం వల్ల పత్రికా ముఖంగా తెలియజేయడమైనది.



ధన్యవాదములు





నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు, సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలు గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల ఎన్నికలను మరియు పార్టీ రజతోత్సవ వేడుకలను దిగ్విజయంగా నిర్వహించేందుకు సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ పేరు పేరునా

మా హృదయ పూర్వక ధన్యవాదములు.



సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
అధ్యక్షులు, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ





జీద రవిచంద్ర
వ్రధాన కార్యదర్శి, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ

GOMATHY SCHOOL

District Toppers Successively for the second year in SSC



578 / 600
C.Priyanka
H.T.No:0512829



575 / 600
K.Suhaas
H.T.No:0513482



568 / 600
G.Pavan
H.T.No:0512173



567 / 600
U.V.Satyajith
H.T.No: 0513257

Our Students From 500 to 578



Pravesh Jain



Keerthika. V



Ateeq Khan



Kavya Reddy



Sadhana



M.K.Adarsh

Branch at Ramamurthy Nagar KG and Primary

Residential facility available



P.Nawaz



C.V.Sri Ram



Divija Rani



S.Rohith Reddy



M.Sushmitha




GOMATHY SCHOOL

GOMATHY NAGAR, Mini Bypass Road, Nellore. Ph: 2319748, 2319749

e-mail: aruna_gomathy@yahoo.com

కొడిగడుతున్న ఇందిర ప్రభ



మూడేళ్ల క్రితం పథకం ప్రారంభమైనా ఇప్పటికీ బోర్లు ఏర్పాటు చేసే దశలో వున్న దృశ్యం.

బీడు భూములను వ్యవసాయ భూములుగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరప్రభ పథకాన్ని ప్రవేశపెట్టింది. గతంలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్‌భూములు, సిజిఎఫ్‌ఎస్ భూములను అభివృద్ధి చేసి, నీటి వసతి కల్పించాలన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

అధికారుల పర్యవేక్షణలో లోపాలు, క్రింది స్థాయి సిబ్బంది అవినీతి కారణంగా ఈ పథకం లక్ష్యాలు నెరవేరకుండా పోతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంటే 2004 నవంబర్ నెలలో "ఇందిర ప్రభ" ప్రారంభించారు. పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను చదును చేయడం, గట్టులు పోయడం, పొదలు తొలగించడం, రాళ్లు తొలగించడం, మట్టి తోలడం, దుక్కి దున్నడం వంటి పనులు ఇందిరప్రభ పథకం ద్వారా చేపట్టడం జరుగుతుంది. ఎకరాకు సుమారు 10వేల రూపాయలు ఖర్చు చేసే విధంగా సంబంధిత అధికారులు ప్రతిపాదనలు తయారు చేస్తారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు అందజేసిన ప్రతిపాదనలు పరిశీలించి జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నిధులు మంజూరు చేస్తారు.

బీడు భూములలో పొదలు, చెట్లను తొలగించేందుకు యంత్రాలను వినియోగించకుండా కూలీల ద్వారానే పనులు చేయించాల్సి వుంది. కొన్ని ప్రాంతాల్లో కూలీలు పనులు చేస్తుండగా మరి కొన్ని ప్రాంతాల్లో యంత్రాల ద్వారా పనులు చేయించారు. ఈ పథకంతో పాటు ఎపి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని అమలు బాధ్యతలను కూడా డ్వామాకు అప్పగించింది. ఈ పథకం నత్తనడకన సాగుతుంది.

ఇందిరప్రభ ద్వారా ఇప్పటి వరకు ఆర్ఐడిఎల్ ఫేస్-9 క్రింద జిల్లాలో 61 బ్లాకులను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 5,259 ఎకరాలకు 439.57 లక్షలు ఖర్చు చేయాల్సివుండగా లక్ష్యం కాగా 4,002 ఎకరాలకు కేవలం 275.20 లక్షలు ఖర్చు చేశారు.

ఇందులో ఎస్సీలు 2,869, ఎస్టీలు 6,611, బిసిలు 1,932, ఇతరులు 489 మంది లబ్ధిపొందినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఆర్ఐడిఎఫ్-10 క్రింద 101 బ్లాకులలో 8,849 ఎకరాలకు 1,635 లక్షల రూపాయలు ఖర్చు చేయడానికి డ్వామా అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. ఈ పథకానికి నాబార్డు నిధులు సమకూర్చుతుంది. ఈ పథకం ద్వారా భూమి అభివృద్ధి కోసం మంజూరు చేస్తున్న నిధులన్నీ సబ్సిడీ కింద ప్రభుత్వం ఇస్తుంది. గతంలో ఈ పథకం క్రింద నిధులు

రెండు ప్రధాన పథకాల అమలులో బాలారిష్టాలు

ఖర్చు చేసే అధికారం డ్వామా అధికారులకు వుండేది. ఈ క్రమంలో మండల స్థాయిలో పని చేసే మండల టెక్నికల్ అసిస్టెంట్ కూలీల ద్వారా భూములలో పనులు చేయించకుండా యంత్రాల ద్వారా పనులు చేయించారు. పనులకు సంబంధించిన ఎం-బుక్‌లలో మాత్రం కూలీలు చేత పనులు చేయించినట్లు నమోదు చేయించి లక్షలాది రూపాయల నిధులను స్వాహా చేశారు.

ఈ పథకం గురించి భూములు కలిగిన లబ్ధిదారులకు పూర్తిగా అవగాహన లేకపోవడంతో ఇంజనీరింగ్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అంతేకాకుండా భూములను అభివృద్ధి చేసేందుకు కావాల్సిన నిధులన్నీ కూడా ప్రభుత్వం భరిస్తుండడం లబ్ధిదారునికి దీనితో సంబంధం లేకుండా పోయింది. దీనితో లబ్ధిదారులు కూడా ఈ పథకం పట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. ఇందిరప్రభ పథకం ప్రవేశపెట్టి ఇప్పటికి మూడు సంవత్సరాలు పూర్తయింది. ఈ మూడు

కొరకు 14వ పేజీలో

నిధుల గూర్చి తెలియదు

ఇందిరప్రభ పథకం ద్వారా భూముల అభివృద్ధికి ఎన్ని నిధులు మంజూరయ్యాయో తెలియదు. కూలీల ద్వారా కొంత పని చేయించి ఎక్కువ శాతం యంత్రాల ద్వారా పనులు చేయించారు. భూములను పరిశీలించే అధికారులు కూడా గ్రామస్థులకు ఈ పథకం పట్ల అవగాహన కల్పించలేదు.



- పి.మస్తానమ్మ, కొమ్మరపూడి.

నీరందడం లేదు

ఇందిరప్రభ పథకం కింద అభివృద్ధి చేసిన భూములలో నాటిన మొక్కలకు నీరందించేందుకు లేటరల్ పైపులు ఏర్పాటు చేశారు. అయితే వీటి ద్వారా ఇంత వరకు బత్తాయి మొక్కలకు సక్రమంగా నీరందక మొక్కలు ఎండిపోతున్నాయి. పైపులు బిగించిన కంపెనీ పట్టించుకోలేదు.



- సన్యాసిరావు, కొమ్మరపూడి.

ఇందిరప్రభ పథకం అమలు పనులు

పై విధంగా జరుగుతుంటే, మైక్రో ఇరిగేషన్ పథకంలోనూ లెక్కలేనన్ని అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి. ఇందిరప్రభ అమలు చేస్తున్న గ్రామాలతో పాటు



వివిధ వర్గాలకు చెందిన రైతులకు కూడా మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా చేపట్టే బిందు సేద్యానికి నిధులు మంజూరు చేస్తున్నారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా బిందు సేద్యానికి అందించే పరికరాలపై 50%, డ్రిప్ సాగు పరికరాలపై 70%, జట్రోపా సాగుకు 90శాతం సబ్సిడీతో కూడిన నిధులు మంజూరు చేస్తున్నారు. ప్రాజెక్ట్ విలువలో డ్రిప్ పరికరాలకు డ్వామా 70శాతం నిధులు మంజూరు చేస్తుండగా, మిగిలిన 30శాతం నిధులను ఎస్సీ, ఎస్టీ, బిసిల కైతే సంబంధిత కార్పొరేషన్‌లు మంజూరు చేస్తాయి. ఇతరులైతే వారే స్వంతంగా భరించాల్సి వుంటుంది. లేకుంటే బ్యాంకుల నుండి కూడా రుణం పొందే అవకాశం వుంది. ఈ పథకాన్ని జిల్లాలో అమలు చేసేందుకు ప్రభుత్వం ఐదు కంపెనీలను గుర్తించింది. వీటిలో జైన్ ఇరిగేషన్, పరిక్షిత్ కంపెనీ, స్వాతి కంపెనీ, ప్లాస్ట్రో ప్లాసన్ కంపెనీ, నెటాఫిమ్ కంపెనీలున్నాయి. డ్వామా మంజూరు చేసిన నిధులను నేరుగా ఆయా కంపెనీలకు చెల్లిస్తుంది. బిందు సేద్యానికి అవసరమైన పైపులు, కేబుల్, స్ప్రింకర్లు, లేటరల్ పైపుల పరికరాలను ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకే కంపెనీలు అమర్చాలి. పరికరాలను అమర్చిన నాటి నుంచి ఐదు సంవత్సరాల వరకు మెయింటినెన్స్ సర్వీసు కూడా కంపెనీలు చేయాల్సి వుంటుంది. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు కేవలం కార్యాలయానికే పరిమితమైనారు. నిధుల ఖర్చు, పథకం అమలు బాధ్యతలన్నీ కూడా సంబంధిత కంపెనీల డిస్ట్రిబ్యూటర్లకు అప్పగిస్తున్నారు. దీనితో ఈ పథకం కూడా ఆశించిన లక్ష్యాలు సాధించలేక పోతున్నది. ఈ పథకం ద్వారా 2006-07 సంవత్సరంలో 7,112 హెక్టార్లకు 8కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇందులో ఎస్సీలు 510, ఎస్టీలు 338, బిసిలు 8,330, ఇతరులు 3,353 మంది లబ్ధిపొందినట్లు రికార్డులు చెబుతున్నాయి. మొక్క వేర్లకు దగ్గరగా నీటిని బొట్లు బొట్లుగా అందించడం, బావి నుంచి నీరు ప్లాస్టిక్ పైపుల గుండా ప్రవహించి పంట పొలంలోకి చేరుతుంది. చెట్టు వేర్లకు దగ్గరగా లేటరల్ పైపులు ఏర్పాటు చేస్తారు. ఈ లేటరల్ పైపు మీద వున్న డ్రిప్పర్ల ద్వారా నీరు బయటకు వచ్చి వేర్ల దగ్గర పడుతుంది. ఈ పద్ధతి వల్ల దాదాపు 50 నుంచి 60శాతం నీరు ఆదా చేసుకోవచ్చు. కొమ్మరపూడి సమీపంలోని భూములలో కేవలం పైపులు మాత్రం ఏర్పాటు చేశారు. ఇక్కడ పదిబోర్లు వేయగా 8 బోర్లలో మాత్రమే నీరు పడింది. జైన్ ఇరిగేషన్ కంపెనీ ఇక్కడ ప్లాస్టిక్ పైపులు, లేటరల్ పైపులు ఏర్పాటు చేసింది. 60 ఎకరాలకు గాను 5 ఎకరాలలో బత్తాయి మొక్కలు నాటారు. ఈ మొక్కలకు నీరు అందక ఎండిపోయే దశకు చేరుకున్నాయి. నెల రోజుల క్రితం ఇక్కడ లేటరల్ పైపులు ఏర్పాటు చేసిన కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు ఇంత వరకు గ్రామానికి వచ్చి పరిశీలించలేదని గ్రామస్థులు చెప్పారు. బుచ్చి మండలం దామరమడుగు సమీపంలో 4 ఎకరాలకు చెరకు తోటలో బోరుకు లేటరల్ పైపులు నెటాఫిమ్ కంపెనీ అమర్చింది. ఈ పైపులను అమర్చేందుకు లక్ష రూపాయలు ఖర్చయ్యాయి. ఇందులో 70శాతం నిధులను మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ సబ్సిడీ కింద అందించగా మిగిలిన నిధులు రైతు భరించాడు. మెటాఫెమ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్లే సంబంధిత రైతు చుట్టూ తిరిగి దరఖాస్తు తీసుకొని డ్వామా కార్యాలయంలో సమర్పించి, మైక్రో ఇరిగేషన్ పథకం క్రింద సబ్సిడీ మంజూరు చేయించారు. లక్ష రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన ఈ పైపుల ద్వారా మొక్కలకు నీరందక ఎండి పోతున్నాయి.

ఇటువంటి సంఘటనలు ఇందిరప్రభ, మైక్రో ఇరిగేషన్ పథకం అమలు చేసే బ్లాకులలో అనేకం చోటు చేసుకున్నాయి. ప్రైవేటు మైక్రో ఇరిగేషన్ కంపెనీల డిస్ట్రిబ్యూటర్లే దళారుల అవతారమెత్తి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. జిల్లా కలెక్టర్ ఇందిరప్రభ, మైక్రో ఇరిగేషన్ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

మైక్రో ఇరిగేషన్ పథకానికి చెదలు



మైక్రో ఇరిగేషన్ పనులు ఎప్పటికి పూర్తయ్యేను?

దుర్వినియోగం లేదు

ఇందిరప్రభ పథకం ద్వారా మా గ్రామంలోని బీడు భూముల అభివృద్ధికి ఐదు లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులకు సంబంధించి ఎటువంటి అక్రమాలు జరగలేదు. ఖర్చులకు పోను ఇంకా లక్షా 64వేల రూపాయలు బ్యాంకులో వున్నాయి. లబ్ధిదారులు కలిసిరాక పోవడంతో నిధుల వివరాల గురించి వివరించ లేకపోవడం జరిగింది.



- కామాక్షి, కొమ్మరపూడి.

పర్యవేక్షణ లేదు

మా భూములలో మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా లేటరల్ పైపులను మెటాఫెమ్ కంపెనీ అమర్చింది. పైపులు అమర్చి నెల రోజులు గడుస్తున్నా నీరు సక్రమంగా అందక చెరకు మొక్కలు ఎండిపోతున్నాయి. ఈ పథకం ద్వారా సబ్సిడీ కింద నిధులు మంజూరు చేయిస్తామని కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు నెల రోజులు మా ఇంటి చుట్టూ తిరిగారు. ఇప్పుడేమో పొలాల మొఖం కూడా చూడడం లేదు. పథకం మంజూరు చేసిన అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. ఈ పథకం ప్రవేశపెట్టడం రైతులకు లాభదాయకమైనప్పటికీ ఆచరణలో అధికారులు విఫలమౌతున్నారు. రైతులకు ఈ పథకం పట్ల పూర్తిగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై వుంది.



- సుబ్బారెడ్డి, దామరమడుగు.

ఎర్రచందనం దొంగలెవరు?

అటవీ సంపదను రక్షించాల్సిన అటవీశాఖలోనే రక్షణ కరువైన వైనం వెంకటగిరి అటవీశాఖ కార్యాలయంలో చోటు చేసుకొంది. ఈనెల 17తేది రాత్రి అటవీశాఖ కార్యాలయం ఆవరణలో వున్న 88 ఎర్రచందనం దుంగలను దొంగలు అపహరించుక పోవడం కలకలం రేపింది. ఎర్రచందనం దుంగలు మాయం కావడంలో కొందరు అటవీశాఖ సిబ్బంది హస్తముందనీ, వారికి తెలియకుండా సాక్ష్యాత్తు అటవీశాఖ కార్యాలయానికి వచ్చి ఎర్రచందనం దుంగలను దొంగిలించే సాహసం ఎవరూ చేయలేరన్న వ్యాఖ్యలు వినవస్తున్నాయి. గతంలోనూ కొన్ని దుంగలు అపహరణకు గురైనా, వాటిని అధికారులు గోప్యంగా వుంచారు. వెంకటగిరి అటవీశాఖ గోడౌన్లలో మూడు కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే ఎర్రచందనం దుంగలు వున్నాయి. అంతటి విలువైన దుంగలున్న కార్యాలయం ఆవరణకు ప్రహరీ లేదు. ఉన్న కంచె పోవడంతో దొంగలకు అనుకూలంగా మారింది. వీటితో పాటు దామల్ పట్టుబడ్డ వాహనాలను తీసుకొచ్చికార్యాలయం ఆవరణలోనే వుంచుతున్నారు. ఇటీవల కాలంలో ఈ వాహనాల బ్యాటరీలు, టైర్లు, విడిభాగాలు మాయమైపోతున్నాయి. వీటికి సరైన భద్రత కల్పించడంలో అటవీ అధికారులు వైఫల్యం చెందారు. రెగ్యులర్‌గా వాచ్‌మెన్‌ను నియమించుకోలేని దుస్థితి ఇక్కడ వుంది. అటవీశాఖ కార్యాలయాన్ని సందర్శించిన కన్సర్వేటర్ నళినిమోహన్ దుంగల చోరీ గురించి తన దృష్టికి రాలేదంటూ, పక్కనే వున్న అధికారులను దీన్ని గురించి ఆరా తీశారు. ఉన్నతాధికారుల దృష్టికి దొంగతనం జరిగిన విషయాన్ని చెప్పకుండా వెంకటగిరి అటవీశాఖ సిబ్బంది ప్రయత్నిస్తున్నారంటే వీరి పాత్ర పైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అటవీశాఖ సిబ్బంది పైనే అనుమానం



తెలుగుదేశం పార్టీ జిల్లా ఎన్నికల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ పరిశీలకుడు దివి శివరాం. వేదికపై కంభం విజయరామిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, గొస్తుమొహిద్దీన్, బీద రవిచంద్ర తదితరులు.

నట్టేట మునిగిన నిమ్మ రైతులు

అసలే గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్న వెంకటగిరి ప్రాంత నిమ్మ రైతులపై వరుణుడు కరుణ చూపలేదు. గతవారం కురిసిన అకాల వర్షం నిమ్మ రైతులను నష్టాల పాల్చేసింది. మూలిగే నక్కమీద తాటికాయ పడ్డ చందంగా పెట్టిన పెట్టుబడులు రాక దిగులు చెందుతున్న తరుణంలో అకాల వర్షం పడి నిమ్మ చెట్లకున్న పూత, పిందెను పూర్తి రాల్చేసింది. మామిడి రైతులది ఇదే పరిస్థితి. గత కొన్ని సంవత్సరాలుగా నిమ్మ రైతులు గిట్టుబాటు ధరలేక, చెట్లలో కాపులేక, సకాలంలో వర్షంపడక నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న నిమ్మ రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. రైతులు నిమ్మ పంటకు ఎకరానికి పదివేల నుంచి పదిహేను వేల రూపాయల వరకు ఎరువులు, ఇతర సస్యరక్షణ చర్యలకు పెట్టుబడులు పెడుతున్నారు. వేలాది రూపాయలను ఖర్చు చేసి నిమ్మ సాగు చేస్తున్న ప్రజలకు పెట్టుబడులు తిరిగి రాకపోగా గిట్టుబాటు ధర లభించడం లేదు. గూడూరు డివిజన్‌లో ప్రధానమైన పంట నిమ్మ. ఎక్కువ మంది మెట్ట రైతులు నిమ్మ పంటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి తరుణంలో అకాల వర్షం మరింతగా కుంగదీసిందని నిమ్మరైతులు వాపోతున్నారు.

అకాల వర్షం తెచ్చిన తంటా

దొంగ చేతికే తాళాలు

ముత్తుకూరు మండలం నేలటూరు గ్రామం భూ ఆక్రమణలకు నిలయంగా మారింది. కృష్ణాపట్నం సూపర్ క్రిటికల్ థర్మల్ కేంద్రం పేరుతో జరిగే భూ సేకరణలో ప్రభుత్వాధికారులు కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు. జిల్లా రెవెన్యూ డివిజన్ శాఖలో డిప్యూటీ తహసిల్దార్ కేడర్ కలిగిన అధికారి అన్నీ తానై వ్యవహరిస్తూ ప్రభుత్వ, ప్రయివేటు భూముల పరిహారాన్ని కొల్లగొడుతున్నాడు. జిల్లా ఉన్నతాధికారులు సైతం ఈ అధికారికే వత్తాసు పలుకుతుండడం చూస్తుంటే ఏస్థాయిలో ముడుపులు ముట్టి వుంటాయో అవగతం అవుతుంది. భూసేకరణల మొదలు పరిహారం అందజేయడం వరకు ఆయన చెప్పిందే వేదం. 1991 నుంచి ఈ అధికారి హవా నిర్విరామంగా కొనసాగుతుండడం విశేషం. గతంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన సతీష్‌చంద్ర ఆ అధికారిని రెవెన్యూలోని కీలక పదవుల్లో వుంచితే వ్యవస్థ నాశనమై పోతుందని గ్రహించి విధుల నుంచి తప్పించారు. సతీష్‌చంద్ర జిల్లా వదిలి వెళ్లిన తర్వాత తిరిగి యథాతథంగా భూ సంస్కరణల పేరుతో తన పబ్బం గడుపుకోవడం మొదలు పెట్టాడు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేలటూరులో థర్మల్ కేంద్రానికి పునాది వేశారు. దీంతో కృష్ణాపట్నం థర్మల్ కేంద్రానికి సంబంధించి భూ సేకరణలో పేదలకు అందాల్సిన కోట్లాది రూపాయలు భూస్వాముల చేతుల్లోకి పోతున్నాయి. కృష్ణాపట్నం, దాని సమీప గ్రామాలైన నేలటూరు, పైనాపురం గ్రామాలపై భూసేకరణకు దృష్టి సారించారు. నేలటూరులో రికార్డులు లేవనిగ్రహించిన ఈ అధికారి తమ కుటుంబ సభ్యుల పేరుతో థర్మల్ భూములు భూసేకరణ ప్రారంభం కాకమునుపే తమ సొంతం చేసుకొన్నాడు. గతంలో తమ కుటుంబ సభ్యుల పేరుతో రికార్డులు సృష్టించి వాటిని చట్టబద్ధం చేసుకొనే క్రమంలో చిక్కులు ఎదురుకాకుండా ఇరవై లక్షలు పరిహారం పొందారు. నేలటూరులోని వ్యవసాయ భూములు మాగాణి భూములుగా మారి దొడ్డిదారిన రెండు కోట్ల రూపాయలు వెళ్లిపోయాయంటే ఆ అధికారి అక్రమాలు అర్థం చేసుకోవచ్చు.

భూ సేకరణ అధికారిపై ఆరోపణలు

డి.ఇ.ఓ ఆదేశాలు బేఖాతరు

జిల్లాలో విద్యాశాఖ పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగం భట్టు సామెతను గుర్తుకు తెస్తుంది. దిగువ స్థాయి సిబ్బంది నుంచి డిప్యూటీ డిఇవోలు, అధికారుల వరకు ఎవరికి వారు పెత్తనం వెలగబెట్టడం, లంచాలకు కక్కుర్తి పడడం తప్ప ఒక్క పనైనా నిఖార్సుగా, నిజాయితీగా చేసిన దాఖలాలు భూతద్దం పెట్టి వెతికినా కనిపించవు. వీరిగురించి, వీరు పాల్పడే అవినీతి కార్యకలాపాలు గురించి రాయాలంటే ఒక గ్రంథమే అవుతుంది. చివరకు డిప్యూటీ డిఇవోలు సైతం లంచాల గద్ది మేయడానికి అలవాటు పడడం, పైరవీలకు లొంగడం చూస్తుంటే అసహ్యమేస్తుంది. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలను సైతం ఖాతరు చేయకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారంటే ఇక్కడి సిబ్బంది, అధికారులు ఎంత బరితెగించి ప్రవర్తిస్తున్నారో అర్థమవుతోంది. కోవూరు మండలం వేగూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు వై.రేణుకాదేవి తనతోటి ఉపాధ్యాయురాలైన పద్మమ్మ తనను వేధిస్తున్నదంటూ 2003 సంవత్సరంలో మండల విద్యాశాఖాధికారి నుంచి జిల్లా అధికారుల వరకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో పాటు, తన వ్యధను అధికారుల వద్ద వెళ్లబోసుకొంది. సహచర ఉపాధ్యాయులు, విద్యార్థుల ముందు తనను నానారకాలుగా వేధిస్తున్నారని రేణుకాదేవి కళ్లనీళ్ల పర్యంతమైంది. పద్మమ్మ ప్రవర్తన గురించి ఆందోళన చెందుతున్న రేణుకాదేవి ఫిర్యాదుపై ఇప్పటి వరకు అధికారులు విచారణ జరిపి వాస్తవాలను తెలుసుకొనే ప్రయత్నాలు చేయలేదు. పద్మమ్మ విద్యార్థులు, తల్లిదండ్రులతో ఘర్షణకు, దాడులకు దిగినట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. అటువంటి ఉపాధ్యాయురాలిపై ఎందుకు చర్య తీసుకోకుండా అధికారులు ఊరుకొంటున్నారో అర్థం కావడం లేదు. ఎపి టిఎఫ్ నాయకులు దీనిపై జిల్లా విద్యాశాఖాధికారి భార్గవ్‌ను కలిసి ఒక ఉపాధ్యాయురాలిచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపేందుకు నాలుగు సంవత్సరాలు పట్టడం ఏంటని ప్రశ్నించడంతో, డిఇవో స్పందించి విచారణాధికారిగా డిప్యూటీ డిఇవో రమణారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరిలో ఈ ఉత్తర్వులు ఇచ్చారు. నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు డిప్యూటీ డిఇవో రమణారెడ్డి విచారణ జరపకుండా, డిఇవో ఆదేశాలను ఖాతరు చేయకుండా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటో తెలియడం లేదు. కొందరు సర్వశిక్షా అభియాన్ అధికారులు, డిప్యూటీ డిఇవోను కలిసి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులిని రక్షించేందుకే నాన్చివేత ధోరణి అవలంభించమని సలహాయిచ్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. డిఇవో గారూ... తమరి కార్యాలయంలో కనీసం తమ ఆదేశాలైనా అమలయ్యేలా చూడండి.

సిబ్బంది, అధికార్లు మహాముదుర్లు

ఆక్రమణలను అధికారులు అడ్డుకోవాలి

వెంకటగిరి పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురౌతున్నాయని, వీటిని నిరోధించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని మంత్రి రాజ్యలక్ష్మమ్మ అధికారులను ఆదేశించారు. రాజ్యలక్ష్మమ్మ వెంకటగిరి పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజలు ప్రభుత్వ స్థలాలను కొంతమంది యథేచ్ఛగా ఆక్రమించి వేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

తరువ 14వ పేజీలో

ఉత్తరక్రియలు



నా ధర్మపత్ని

శ్రీమతి దేవళ్ల రాజ్యలక్ష్మమ్మ

తే 11.5.2007 వ శుక్రవారం స్వర్గస్థురాలైనది.

ఉత్తరక్రియలు

తే 30.5.2007 వ బుధవారం "నిలుపు"

తే 31.5.2007 వ గురువారం "పెద్దకర్మ"

పేదూరు గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును.

కావున తెలియజేయడమైనది.


ఇట్లు దేవళ్ల దశరథరామిరెడ్డి

ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర VRO's అసోసియేషన్

ఫోన్: 0861 - 2371127

మరియు కుటుంబ సభ్యులు

సంస్మరణ



జననం
21.0.1918

మరణం
29.5.1997

శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి గారు

మాజీ శాసనమండలి సభ్యులు

పరమ పదించి 29.5.2007 తేదీ నాటికి పది సంవత్సరాలు పూర్తవుతాయి

పదవ వర్ధంతి

సందర్భంలో వారి పవిత్రాత్మకు శాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కుటుంబ సభ్యులు







డిజైనర్ వస్త్రాల నిధి శ్రీ సన్నిధి ఫ్యాషన్స్!

వస్త్ర ప్రపంచంలో డిజైనర్ వస్త్రాలకు ఎంతో క్రేజ్ వుంది. మహిళలు, పురుషలన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ డిజైనర్ వస్త్రాలను ధరించేందుకు ఎక్కువ ఆశక్తి చూపుతున్నారు. నిన్న, మొన్నటి వరకు మహిళలు మాత్రమే ఎంబ్రాయిడరీ వర్క్ చేసిన వస్త్రాలను, డిజైనర్ వస్త్రాలను ధరించేవారు. నేడు పురుషులు కూడా డిజైనర్ వస్త్రాలను వేసుకునేందుకు ఇష్టపడుతున్నారు. అందులోనూ రెడీమెడ్ డ్రస్సులపైనే యువత దృష్టి సారిస్తోంది. టైలర్ దగ్గరకు వెళ్లడం, కొలతలు ఇవ్వడం, గుడ్డలు కుట్టించుకొనేందుకు ఎక్కువ మంది అయిష్టం ప్రదర్శిస్తున్నారు. తమ శరీరాకృతికి తీరైనవిగా వుంటే రెడీమెడ్ ప్యాంట్లు, షర్టులు ధరించేందుకు మొగ్గు చూపుతున్నారు. మహిళల వస్త్రాలతో సమానంగా పురుషుల వస్త్రాల్లోనూ వివిన్న రకాలు మార్కెట్లోకి వచ్చి వున్నాయి. నేటి ఫ్యాషన్ ట్రెండ్‌కు అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన రెడీమెడ్ దుస్తులను అందిస్తూ పేరు ప్రఖ్యాతులు గడించింది నెల్లూరు ఫోర్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల శ్రీ సన్నిధి ఫ్యాషన్స్. యువత ఆసక్తిని గమనించి మామూలుగా దొరికే వస్త్రాలకు భిన్నంగా లేటెస్ట్ మోడల్స్‌ను అందిస్తున్నది శ్రీ సన్నిధి ఫ్యాషన్స్. సాధారణంగా ధరించే ప్యాంట్లు, షర్టులతో పాటు ఫంక్షన్లు, పార్టీల్లో వేసుకునేందుకుగాను ప్రత్యేకంగా డిజైనర్లతో డిజైన్ చేయించిన డిజైనర్ షర్టులు ఆకట్టుకునేలా వున్నాయి. మల్టీకలర్‌తో తయారైన షర్టుపై రబ్బర్ ప్రింట్‌తో ప్యాచ్ వర్క్ చేసి వుండే ఈ షర్టులకు నేడు ఎంతో క్రేజ్ వుంది. వాటితో పాటు హెవీ క్రష్డ్ షర్టులను ఎక్కువగా ధరిస్తున్నారు. ఐరన్ చేయాల్సిన అవసరం లేకపోవడం, క్రష్డ్ షర్టుల ప్రత్యేకత. మల్టీకలర్‌పై రబ్బర్ ప్రింట్‌తో తయారైన ఈ షర్టుల ధర రెండు వందల నుంచి ఐదు వందల రూపాయల వరకు వుండగా, హెవీక్రష్డ్ ఐటమ్ షర్టులు రెండు వందల రూపాయలకే లభ్యమవుతున్నాయి. నిండైన డిజైన్లతో కాటన్ దుస్తులపై ఇంపోర్టెడ్ ఫ్యాబ్రిక్ వర్క్ చేసిన షర్టులు చూడ

తొలవ 14వ పేజీలో

నోరూరించే కేకులు














ఫాస్ట్‌ఫుడ్స్, హాట్‌ఫుడ్స్‌లతో పాటు బేకరీ ఫుడ్స్‌ను తినేందుకు ఆహార ప్రియులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. సమాజంలో మార్పులు చోటు చేసుకొంటున్నట్లే తీసుకొనే ఆహారంలోనూ కొత్త కొత్త మార్పులు సంతరించుకొంటున్నాయి. ఎప్పుడూ ఇళ్లలో తినే ఆహారం అంటే మొహం మొత్తి హోటళ్లకు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు వెళ్లేవారి సంఖ్య ఇటీవల కాలంలో ఎక్కువైందనే చెప్పాలి. పుట్టినరోజు వేడుకలు, మ్యారేజ్ డేలు జరుపు కోవడం సంఘంలో ఒక అలవాటుగా మారింది. ఈ వేడుకలను పురస్కరించుకొని కేకులను కొనుగోలు చేసి వాటిని కట్ చేయడం, అతిథులు, మిత్రులతో కలిసి విందులు చేసుకోవడం పరిపాటయింది. జనవరి 1తేది నూతన సంవత్సర వేడుకలు జరుపుకొంటుంటారు. బర్త్‌డేలు, నూతన సంవత్సర వేడుకల్లో కేకులు ప్రధానమైన భూమిక పోషిస్తున్నాయి. గతంలో మైదా పిండి, ఇతర ఎసన్స్‌లు కలిపి సాదాసీదాగా కేకులను తయారు చేసి విక్రయించేవారు. కాలానుగుణంగా వచ్చిన మార్పుల్లో భాగంగా కేకుల తయారీలోనూ వెరైటీ కేకులను చేసి కొనుగోలు దారులను ఆకర్షించేలా చేసేందుకు బేకరీలు పోటీ పడుతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లల పుట్టిన రోజు వేడుకలకు పిల్లలు ఇష్టపడే మిక్కిమౌస్, డాల్ఫిన్ బొమ్మలు, స్టీమర్లు, బోట్లు, స్పైడర్ మెన్, స్పోర్ట్స్ బొమ్మలు, లవ్ సింబల్స్ ఇలా రక రకాల డిజైన్లలో కేకులను తయారు చేసి వాటిపై బర్త్‌డేలు, మ్యారేజ్‌డేలు జరుపుకొనేవారి పేర్లు, సంవత్సరాన్ని తెలిపే నెంబర్లు రంగు రంగులతో రుచికరమైన జామ్‌లను కలిపి చేసే డిజైన్లు, పేర్లతో చూడ ముచ్చటగా వుండే కేకులు, విరివిగా అమ్ముడు పోతున్నాయి. వినియోగదారులను దృష్టిలో వుంచుకొని బేకరీల నిర్వాహకులు వెరైటీ కేకులను తయారు చేసి ఎగ్జిబిషన్‌లు నిర్వహించడం ఎక్కువగా జరుగుతోంది. వీటితో పాటు రాజకీయ నాయకులు, సినీ హీరోల జన్మదిన సందర్భంగా వారి వయసుకు తగినట్లు ఆర్డర్లపై భారీ సైజులల్లో కేకులను తయారు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. ట్రంకు రోడ్డులో వుండే కేక్స్‌కార్నర్‌లో రక రకాల డిజైన్లతో కూడిన కేకులను ఆర్డర్లపై కొనుగోలుదారుల అభిరుచులకు అనుగుణంగా, వారు కోరిన రీతిలో వివిన్న ఆకృతులలో కేకులను తయారు చేసి విక్రయిస్తున్నారు.

ఫ్లెక్స్‌ల రాకతో బ్యానర్ల శకం అంతం



ప్రముఖులు, అతిథులురాక సందర్భంగా, ఏదైనా కార్యక్రమం నిర్వహించేటప్పుడు, ప్రారంభోత్సవాలప్పుడు స్వాగత తోరణాలు, బ్యానర్లు తయారు చేయించి వాటిని కట్టి తమ అభిమానాన్ని చాటుకొనేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తుంటారు. ఏదైనా కొత్తషాపులు, కొత్తవ్యాపారం, ఖాతాదారులతో లావాదేవీలు ప్రారంభించేటప్పుడు అందరికీ తెలిసేలా బ్యానర్లు కట్టడం పరిపాటి. ముఖ్యంగా రాజకీయ నాయకులు, వివిపిల రాక సందర్భంగా ఇలాంటి బ్యానర్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న సంప్రదాయం అనొచ్చు. ఒక స్థాయికే పరిమితమై వున్న బ్యానర్లు రానురాను వీటిని ఏర్పాటు చేసేవారు, బ్యానర్లను తయారు చేయించేవారి సంఖ్య ఎక్కువైందనే చెప్పాల్సి. ఈ బ్యానర్ల తయారీకి ఆర్టిస్టులు తమలోని కళా నైపుణ్యంతో గుడ్డపై పెయింట్‌తో అందమైన అక్షరాలతో బ్యానర్లకు ఆర్డరు ఇచ్చేవారి అభిప్రాయాలకు అనుగుణంగా, ఆయా వ్యక్తుల కోరిక మేరకు రకరకాల రంగులు, వివిధ సైజుల అక్షరాలతో చూడచక్కగా బ్యానర్లు, స్వాగత తోరణాలను తయారు చేసి అందజేసేవారు. ఎన్నికల సందర్భంలో, రాజకీయ సాయకుల పర్యటన సందర్భంగా, సభలు, సమావేశాలప్పుడు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సినీ హీరోల చిత్రాల విడుదల సందర్భంగా ఒకటేమిటి దైనందిన జీవితంలో ప్రతి పనికి బ్యానర్లను తయారు చేయించి వాటిని అందరికీ కనపడే ప్రాంతాల్లో కట్టించడం అనేక సంవత్సరాలుగా జరుగుతున్నాయి. అయితే ఈ బ్యానర్లను తయారు చేసే సమయంలో ఆర్టిస్టులకు కొంత సమయం వీటికోసం వెచ్చించాల్సి వచ్చేది. తయారు చేసిన

తొలవ 14వ పేజీలో

రిమోట్ బొమ్మలపై భలే మోజు

బొమ్మలన్నా ఆట వస్తువులన్నా ఇష్టపడని పిల్లలే వుండరు. కొత్తగా కనిపించిన వస్తువునల్లా తమకు కావాలని మారాం చేసే పిల్లలను చూస్తూ వుంటాం. పిల్లల అభిరుచికి తగ్గట్లు, బొమ్మల తయారీలోనూ మార్పులు చోటు చేసుకొంటున్నాయి. సాంకేతికంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆట వస్తువుల్లోనూ కొత్త కొత్తవి తయారు చేస్తూ చిన్నారులను ఆకట్టుకొనేందుకు పలు కంపెనీలు పోటీలు పడుతున్నాయి. గతంలో మామూలు మట్టితో తయారు చేసిన బొమ్మలు, కొయ్య బొమ్మలు, ఫైబర్‌తో తయారైనవి, ప్లాస్టిక్‌తో చేసిన బొమ్మలతో పిల్లలు ఆడుకొనేవారు. వీటి స్థానంలో బ్యాటరీతో నడిచే బొమ్మలు మార్కెట్‌లో దర్శనమిస్తున్నాయి. రిమోట్‌తో తిరిగే బొమ్మలు పిల్లలను ఆకర్షిస్తుండడంతో వీటికి భలే గిరాకీ వుంటున్నది. చిన్నారుల ఆట వస్తువుల కోసం ప్రత్యేకంగా ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేసి కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన బొమ్మలన్నింటిని అందుబాటులో వుంచుతున్నారు ఆర్చీసి బస్టాండు వద్దగల నందాస్ వరల్డ్ నిర్వాహకులు. రిమోట్ బైక్‌లు, రిమోట్‌తో తిరిగే చీమల బొమ్మలు, స్పైడర్ మ్యాన్, కార్లు ఇలా చిన్నారులను చూడగానే ముచ్చట పడేలా వుండే బొమ్మలన్నీ ఇక్కడ కొలువుదీరి వున్నాయి. రిమోట్‌తో నడిచే విమానాలు, హెలికాప్టర్‌లు ఇక్కడ దొరుకుతున్నాయి. స్కూటర్లు, బైక్‌లు నాలుగు వందల నుంచి ఏడు వందల రూపాయల వరకు వుంటుండగా, విమానాలు, చీమలు, రెక్కల పక్షుల బొమ్మలు ఏడు వందల నుంచి పది మూడు వందల రూపాయల ధరల్లో నందాస్‌లో లభ్యమవుతున్నాయి. ఎలక్ట్రానిక్ రంగంలో చోటు చేసుకొంటున్న మార్పులకు అనుగుణంగా చిన్నపిల్లలు ఆటలాడుకొనే వస్తువులు, బొమ్మల్లోనూ కొత్త కొత్త మోడళ్లు తయారు చేసి మార్కెట్‌లో విడుదల చేస్తుండడంతో ఆ బొమ్మలు కొనుగోలు చేసేవారి సంఖ్య ఎక్కువగానే వుంటున్నదని షాపు నిర్వాహకులు చెబుతున్నారు. చిన్న పిల్లల బొమ్మల్లో వెరైటీ వస్తువులు కావాలనుకొనేవారు నందాస్ వరల్డ్‌ను సందర్శించవచ్చు.



చేజీ... చైన్లు

ఏ కంపెనీయైనా, కొత్త వస్తువులను మార్కెట్ చేసేటప్పుడు యువతీ యువకుల అభిరుచులు, అలవాట్లు, వారి ఫ్యాషన్ ట్రెండ్‌ను దృష్టిలో వుంచుకొని వెరైటీ వస్తువులను తయారు చేసి అందిస్తుంటాయి. ఫ్యాషన్‌కు అనుగుణంగా తమ ఆహార్యాన్ని మార్చుకొని యువతీ యువకులు నలుగురిలో ప్రత్యేకంగా కనపడేందుకు, ఆకర్షణగా వుండేందుకు వివిధ రకాల ఫ్యాషన్ దుస్తులను, వాటికి సూటయ్యేలా దండలు, బ్రేస్‌లెట్లను ధరిస్తుంటారు. ఆడవారు ఎక్కువగా ధరించిన దుస్తులకు మ్యాచ్ అయ్యేలా అలంకరణ వస్తువులను వేసుకొంటుంటారు. అయితే ఇటీవల కాలంలో మహిళలకు ధీటుగా పురుషులు ఫ్యాషన్‌లను అనుకరిస్తున్నారు. తమ అందాలను మరింతగా మెరుగు పరుచుకొనేందుకు పురుషులు బ్యూటీపార్లర్‌లను ఆశ్రయిస్తున్నట్లే ప్రత్యేకంగా కనపడేందుకు అలంకరణ వస్తువులైన లాకెట్‌లను, చైన్లు, కడియాలు, బ్రేస్‌లెట్లను ధరించడం ఎక్కువైంది. తమ అభిమాన సినీ హీరోలు, క్రికెటర్లు ధరించిన వస్తువులను తాము ధరించాలని, అందరిలోనూ ప్రత్యేక ఆకర్షణగా నిలవాలని యువకులు భావించడం సహజం. అలాంటి వారిని దృష్టిలో వుంచుకొని కొన్ని కంపెనీలు లేటెస్ట్ ట్రెండ్‌కు తగ్గట్లుగా చూడగానే కొట్టొచ్చినట్లు కనపడేలా వుండే బొమ్మలను కలిగిన చైన్‌లను మార్కెట్‌లో అందుబాటులోకి తెస్తున్నాయి. సై' సినిమాలో విలన్ ధరించిన దున్నపోతు బొమ్మ వుండే లాకెట్‌లు, గొడ్డలి బొమ్మలు, అస్తి పంజరాలు, పుర్రె బొమ్మలు, బైక్‌లు, స్కూటర్లు, దేవుని బొమ్మలు కలిగిన చైన్లు మార్కెట్‌లోకి వచ్చి వున్నాయి. చూడగానే భయాన్ని, గగుర్పాటును కలిగిస్తున్న ఈ బొమ్మలు వుండే చైన్లనే ధరించేందుకే యువత ఉత్సాహం చూపిస్తుండడంతో నగరంలోని పలు షాపుల్లో ఇలాంటి చైన్లు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. యాభై రూపాయల నుంచి రెండు వందల రూపాయల విలువ చేస్తున్న ఈ వెరైటీ చైన్లంటే యువతకు మహా క్రేజ్.








రూ.10 కోట్ల విలువ చేసే...

చాకిరేవుపై కబ్జాదారుల కన్ను!



నెల్లూరు నగరంలో ముత్తుకూరు బస్టాండ్ వద్ద వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన దోబిఘాట్ నేడు కళ తప్పిపోయింది. 10 కోట్ల రూపాయల విలువ చేసే ఈ దోబి ఘాట్‌ను దురాక్రమించే యత్నాలు ఆరంభమయ్యాయి.

చాకలివీధిలో నివసించే రజకులు ఒకనాడు ఈ దోబిఘాట్‌లో బట్టలు ఉతుకుతూ జీవనం సాగించేవారు. ఎకరా 45 సెంట్ల విస్తీర్ణంలో వుండే ఈ ఘాట్‌లో 50 కుటుంబాలకు చెందిన రజకులు తమ కులవృత్తిని నిర్వహించేవారు. ఆక్రమణల పుణ్యం, తూర్పువైపున వుండే వ్యవసాయ భూములన్నీ కూడా వ్యవసాయేతర భూములుగా మారిపోవడం, కాల్వలకు పారుదల లేకపోవడంతో ప్రస్తుతం 10 కుటుంబాలకు చెందిన వారు మాత్రమే ఇక్కడ బట్టలు ఉతుకుతూ జీవనం సాగిస్తున్నారు.

అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దోబి ఘాట్ అభివృద్ధి చెందలేక పోయింది. ప్రస్తుతం ఈ దోబి ఘాట్‌లో మురికి బట్టలు శుభ్రం చేయాలంటే మున్సిపాల్టీ కొళాయిల పైనే ఆధారపడుతున్నారు. కొళాయిలకు ప్లాస్టిక్ పైపులు అమర్చి నీటిని తొట్లలో నింపుకుని తర్వాత బట్టలు శుభ్రం చేసుకుంటున్నారు. బయట నుంచి తెచ్చుకున్న బట్టలకు నీరు సరిపడకుంటే మిగిలిన బట్టలను మూట కట్టుకొని పెన్నానదికి వెళ్తున్నారు.



బట్టలను శుభ్రం చేసుకోవడానికి నీటి వసతి కల్పించాలన్న వుద్దేశంతో సుమారు 20 సంవత్సరాల క్రితం ఇక్కడ ప్రభుత్వం ఎనిమిది బావులను తవ్వించింది. ప్రస్తుతం ఐదు బావులు పూర్తిగా ఎండిపోగా, మూడు బావులలో మాత్రం కొద్దిగా నీరుంది. ఈ బావులతో పాటు నిర్మించిన దోబిఘాట్ కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరి, ముళ్లపొదలతో నిండి వుంది. ఇక్కడ కులవృత్తి చేసే పది కుటుంబాలకు చెందిన వారందరు ఒక దఫా బట్టలు శుభ్రం చేయడానికి నీటికొరత వుంటుంది. దీంతో రోజుమార్చి ఒక్కొక్కరు వంతుల వారీగా తమ వృత్తిని కొనసాగించాల్సివస్తుంది.

వర్షాకాలంలో అయితే ఈ ప్రాంతం మరీ దుర్భరంగా తయారవుతుంది. ఒకనాటి పారుదల కాల్వ నేడు మురికికాల్వగా మారిపోయింది. వర్షం వచ్చిన సమయంలో కాల్వ ఇరువైపులా పూడిపోవడం వల్ల మురికినీరు బయటకు ప్రవహిస్తుంది. దీంతో ఉతికిన బట్టలు ఆరవెట్టడానికి ఇబ్బందులు పడుతున్నారు. బట్టలు ఆరవెట్టే ప్రాంతం కొంచెం లోతుగా వుండడం వల్ల వర్షాకాలంలో మోకాటి లోతు నీరు నిలబడుతుంది. ఈ సమయంలో ఇక్కడ ఇబ్బందులు పడలేక పెన్నానదికి వెళ్లి బట్టలు ఉతుక్కొంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానం పుణ్యమా అని మార్కెట్‌లోకి వాషింగ్ మెషీన్‌లు ప్రవేశించడంతో అనేక మంది తమ ఇళ్లలోనే బట్టలు శుభ్రం చేసుకుంటున్నారు. దీనికారణంగా పలువురు రజకులు తమ కుల వృత్తికి స్వస్తి పలికి ఇతర వృత్తులపై దృష్టి సారిస్తున్నారు. ప్రస్తుతం ఈ వృత్తిలో రాణించే వారి సంఖ్య రోజు రోజుకూ తగ్గిపోతుంది. లాడ్జీలు, ఆస్పత్రుల నుంచి ఉతికేందుకు బట్టలు వస్తుండగా, బయట ఇళ్ల నుంచి కొంతభాగం మాత్రమే మురికి బట్టలు తెచ్చుకుంటున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం వరకు బట్టలు శుభ్రం చేసి మధ్యాహ్నం నుంచి ఉతికిన బట్టలను ఐరన్ చేసే పనిలో నిమగ్నమవుతున్నారు. ఇదిలా వుండగా గత మూడు సంవత్సరాల క్రితం ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కారణంగా అక్కడ షాపులు కోల్పోయిన వారికి ఈ దోబిఘాట్ ఆనుకొని వున్న ముత్తుకూరు రోడ్డు ప్రక్కన షాపులను అధికారులు కేటాయించారు.



ఇక్కడ షాపులు ఏర్పాటు చేస్తే ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్న విషయం మున్సిపల్ అధికారులు, పాలకులకు తెలిసినా కూడా రాజకీయ లబ్ధి కోసం అనుమతిచ్చారు. ఈ షాపుల ఏర్పాటు కారణంగా దోబిఘాట్‌కు ప్రమాదం ఏర్పడింది. ఇక్కడ షాపులు ఏర్పాటు చేసుకున్న కొందరు, బయట వ్యక్తులతో కలిసి దోబిఘాట్ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇక్కడ బట్టలు శుభ్రం చేసుకుంటున్న పది కుటుంబాల వారికి ఏదో ఒక ఆశ చూపి స్థలాన్ని కాజేయాలని ప్రయత్నిస్తున్నారు.

ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం ఎకరా 45 సెంట్ల స్థలం సుమారు 10 కోట్ల

తరువ 14వ పేజీలో

వారఫలాలు

తేది 26-5-2007 నుంచి 1-6-2007 వరకు రవి వృషభంలో; బుధుడు మిథునంలో; శుక్రుడు మిథున, కర్కాటకాల్లో; కుజుడు మీనంలో; గురువు వృశ్చికంలో; శని కర్కాటకంలో; రాహువు కుంభంలో; కేతువు సింహంలో; చంద్రుడు, కన్య, తుల, వృశ్చికాల్లో సంచరిస్తారు.

పంచాంగం

31, 20, 21 తేదీల్లో సీమంత, అన్నప్రాసనలకు మిథునలగ్నంలో ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య శుభ ముహూర్తాలున్నాయి.

26 రోహిణి కార్తె

28 కర్తరీ త్యాగం

మే తిథులు
అధిక జ్యేష్ఠ శుద్ధ

26	శని	దశమి	రా.7.42గం.ల వ
27	ఆది	ఏకాదశి	రా.10.15గం.ల వ
28	సోమ	ద్వాదశి	రా.12.44గం.లవ
29	మంగళ	త్రయోదశి	రా.2.59గం.ల వ
30	బుధ	చతుర్దశి	తె.4.53గం.ల వ
31	గురు	పౌర్ణమి	పూర్తి

జూన్ తిథులు

1	శుక్ర	పౌర్ణమి	తె.6.23గం.ల వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఆరోగ్య విషయంలో లోపముండదు. అయినా విద్యుత్పరికరాలతో జాగ్రత్తగా వుండాలి. పైత్య ప్రకోపం వుంటుంది. స్వల్ప జ్వరం ఉండవచ్చు. ప్రయాణాల్లో జాగ్రత్త. వత్తిడి అధికంగా వుంటుంది. ఎటూ పాలుపోని పరిస్థితులు ఎదురౌతాయి. ధనాదాయం బాగుంటుంది. వ్యాపారులు జాగ్రత్త వహించాలి. వృత్తిపరులు లాభపడతారు. ఉద్యోగులు కోరుకున్న రీతిలో మార్పు లుంటాయి. గృహిణులు గర్భకోశవ్యాధులతో బాధపడతారు.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

ఆరోగ్య విషయం చక్కగా వుంటుంది. బంధువుల రాక కొంత బాధకల్గిస్తుంది. అయినా వినోద కాలక్షేపం వుంటుంది. ధనాదాయానికి తగిన ఖర్చు వుంటుంది. రావలసిన బాకీలు వసూలవుతాయి. అప్పులు పుడతాయి. వ్యాపారులు కొంత జాగ్రత్త పడితే బాగుంటుంది. వ్యాపారులు కొంత జాగ్రత్త పడితే లాభాలుంటాయి. ఉద్యోగులకు చక్కని కాలం. ప్రమోషన్స్, ట్రాన్స్ ఫర్స్, పదోన్నతి అవకాశాలు, అధికారుల ఆదరణ వుంటాయి.



మిథునం
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

గాయాలు, ప్రమాదాలు జాగ్రత్త. విద్యుత్పరికరాలతో జాగ్రత్త వుండాలి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. దైవ కార్యాలలో పాల్గొంటారు. అనవసరపు ఖర్చులుంటాయి. వాహనాలు అమ్మే అవకాశాలున్నాయి. భాగస్వాముల నుండి జాగ్రత్త అవసరం. రియల్ ఎస్టేట్ కలసి వస్తుంది. వ్యాపారులకు అంత మంచి సమయం కాదు. ఉద్యోగులు ఉసూరుమంటూ పని చేసుకోవాల్సి వస్తుంది. విద్యార్థులకు కొంత ఊరట కలిగిస్తుంది.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

అలర్జీ, కీళ్ళ నొప్పులు బాధిస్తాయి.. కుటుంబ సభ్యుల ప్రవర్తన ఆందోళన కల్గిస్తుంది. సహకారం తక్కువ. అలసట, శ్రమ ఎక్కువ. ఖర్చులు ఎక్కువ, ఆదాయం తక్కువ. దూర ప్రయాణాలు ఇబ్బందుల్ని కొనితెస్తాయి. రావలసిన బాకీలు వసూలవుతాయి. ఉద్యోగులు రిటైరవుదామా అనే ఆలోచనకు గురౌతారు. గృహిణులు ఇంటిలోనివారి ప్రవర్తన వల్ల నొచ్చుకొంటారు. విద్యార్థులకు చదువు మందకొడిగా సాగుతుంది.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

మానసిక వేదనకు గురౌతారు. జీర్ణకోశ వ్యాధులు లాభిస్తాయి. కుటుంబ సభ్యుల మధ్య పరస్పర సహకారం చక్కగా వుంటుంది. బంధువర్గంతో సమాగమం ఉంటుంది. వివిధ మార్గాల ధనాదాయం బాగుంటుంది. వ్యాపారం చక్కగా సాగుతుంది. విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తారు. రాజకీయులకు మంచి కాలం. ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదు. ఉద్యోగులకు సాధారణంగా సాగుతుంది. గృహిణులు సుఖశాంతులతో గడుపుతారు.




కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

ఊపిరితిత్తులు, గొంతు, గుహ్య అవయవాల బాధ ఉంటుంది. వేడివల్ల ఆయాసపడే అవకాశాలున్నాయి. కుటుంబంలో సుఖశాంతులు చక్కగా నెలకొంటాయి. బంధుమిత్రుల సహాయ సహకారాలుంటాయి. ధనాదాయం చక్కగా వుంటుంది. ఖర్చులు అదుపులో వుంటాయి. వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా వుంటుంది. వృత్తిపరులకు చక్కని కాలం. ఉద్యోగులు పదోన్నతికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



తుల
(చిత్త 3,4పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

గడచిన కాలం కంటే అలసట, త్రిప్పట తక్కువ. ఊపిరితిత్తులు, నెమ్ము బాధలుండవచ్చు. పూర్వ బంధువుల సహాగమం, తద్వారా సుఖసంతోషాలుంటాయి. పిల్లల ఆరోగ్యం ఆందోళనకు గురికావచ్చు. ఖర్చులధికంగా వుంటాయి. డబ్బుకు కటకట ఉండవచ్చు. వ్యాపార రంగంలోని వారికి మంచి అవకాశాలు కలసివస్తాయి. వృత్తిపరులు, రాజకీయులు, కళాకారులకు అత్యంత ప్రయోజనకరమైన కాలం.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ప్రయాణాల్లో ఆరోగ్యం జాగ్రత్త అద్దూ, ఆపు లేకుండా ఖర్చులుంటాయి. అయినా ధనాదాయానికి లోటు ఉండదు. వివిధ మార్గాల గుండా డబ్బు వస్తుంది. కుటుంబ సభ్యుల తోడ్పాటుతో పుణ్యకార్యాలు చేస్తారు. వ్యాపారులకు అంత మంచి కాలం కాదు. నూతన ప్రణాళికల జోలికి వెళ్ళ వద్దు. తోటి వారిపై ఒక కన్ను వేసి ఉంచాలి. వృత్తిపరులకు కొంత మేలు. ఉద్యోగులు మిక్కిలి జాగ్రత్తగా నడుచుకోవాలి.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆస్థ్మా, హృదయకోశవ్యాధులతో బాధపడేవారు జాగ్రత్తగా ఉండాలి. మానసిక స్వస్థత ఉండదు. కళత్ర మూలక సుఖం ఉంటుంది. బంధుమిత్ర వర్గ సహకారం చక్కగా వుంటుంది. ఖర్చులున్నా ధనాదాయ అవకాశాలు మెండు. రుణ విమోచన ఉంటుంది. స్పెక్యులేషన్ కలసి వస్తుంది. వ్యాపార రంగంలోని వారికి చాలా మంచి సమయం. వృత్తిపరులకు కొద్దిగా మార్పు ఉంటుంది. ఉద్యోగులు జాగ్రత్తగా కాలం గడపాలి.




మకరం
(ఉత్తరాషాఢ, 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

నరాల బలహీనత ఉంటుంది. తద్వారా వత్తిడి ఉంటుంది. కళత్ర సహకారం మానసిక ప్రశాంతతను అందజేస్తుంది. పిల్లల వల్ల కొంత బాధ ఉండవచ్చు. దైవదర్శనాలు, పుణ్యకార్యాలలో పాల్గొంటారు. ధనాదాయంలో ఎలాంటి లోపం వుండదు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. వ్యాపారులకు ఆదాయం బాగుంటుంది. సాఫ్ట్‌వేర్ రంగంలోనివారికి లాభావకాశాలు. వృత్తిపరులకు చక్కని సమయం. శత్రువులు అణిగి వుంటారు.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఆరోగ్యపరంగా మంచి ఊరట. మానసిక ప్రశాంతతకు లోపం. కుటుంబ సభ్యుల మధ్య సహకారం, సదవగాహనా లోపం వల్ల కొంత వేదన వుంటుంది. అనవసరపు విరోధాలు ఇబ్బందిని కల్గిస్తాయి. రావలసిన ఎదురు చూచిన డబ్బు చేతికందుతుంది. మిత్రులు చేయూతనిస్తారు. స్పెక్యులేషన్ జోలికి పోవద్దు. వ్యాపారులు నష్టపోయే అవకాశాలున్నాయి. వృత్తిపరులకు పోటీ ఆధిక్యత వుంటుంది. గృహిణులకు సుఖశాంతులు తక్కువ.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

జీర్ణకోశ ఆంత్రాలకు సంబంధించి బాగుండక పోవచ్చు. ఎండబెట్టి ఇబ్బంది పెడుతుంది. పాత మిత్రుల చేరిక, తద్వారా లాభం ఉంటుంది. ధనాదాయం చక్కగా వుంటుంది. రావలసిన బాకీలు వసూలవుతాయి. వ్యాపారులకు ఆదాయం తృప్తికరంగా ఉంటుంది. నూతన పథకాలు తయారు చేస్తారు. వృత్తిపరులు, రాజకీయులు చక్కగా రాణిస్తారు. ఉద్యోగులకు శత్రువుల బారి నుంచి రక్షణ ఏర్పడుతుంది. విద్యార్థులకు చాలా మంచి కాలం.

పేరు బలం, హస్తవాసి తిరుగులేనివి!

అళగిరి అనంతరామయ్య చెన్నై

* ఎన్ని వ్యాపారాలు చేసినా కలిసిరాలేదు. పేర్లు మార్చాను, ఎంతో మంది చేత ప్రారంభోత్సవాలు చేయించాను.

సుదీర్ఘమైన మీ ఉత్తరం నన్ను కదలింపజేసింది. వ్యాపారంలో లక్ష్మీకటాక్షానికి పేరు బలం వున్న వ్యక్తుల పేర్లతోనూ ప్రారంభించాలి. ప్రారంభించే వారి 'హస్తవాసి' కూడా బాగా పనిచేస్తుంది. ప్రారంభోత్సవాలకు ఆధ్యాత్మిక వాదులు సరైన వాళ్లు.

పినిశెట్టి లక్ష్మీకాంతం చెన్నై

* తూర్పు ఆంగడి, ఉత్తరం వీధిపోటు వుంది. రెండుసార్లు చోరీలు జరిగాయి.

ఆగ్నేయం ద్వారాన్ని ఈశాన్యానికి మార్చండి. ఉత్తరం చూపు వస్తున్నది ప్లాను ప్రకారం ఫర్వాలేదు. మీరు 'ముత్యం' కుడి చూపుడు వ్రేలికి ధరించండి.

యాదయ్య మైలారం కూకటపల్లి

* అరవై సంవత్సరాలనాటి యిల్లు. అందరూ వలసలు పోయారు. నేనూ నా భార్య వుంటున్నాము. 21కోళ్లు బలియివ్వాలంట.

ప్లాను ప్రకారం పశ్చిమం యింటికి వాయువ్యం వీధి చూపు బంగారు వర్ణాన్ని కురిపించింది. పెద్ద చదువులు, పెద్ద ఉద్యోగాలతో అందరూ ఎగిరిపోయారు. జంతు, పక్షి బలులు అవసరం లేదు. 21 టెంకాయలు, 40 నిమ్మకాయలు, అష్టదిక్కుల్లో బలియివ్వండి చాలు.

సి.వెంకట్రామయ్య నెల్లూరు

* అమ్మాయి వివాహం రెండు సార్లు తప్పిపోయింది. అబ్బాయికి ఎంసెట్‌లో ర్యాంక్ రాలేదు. ఇక మా భవిష్యత్ ఏమిటి?

మీ ప్లాను, జాతకం చూశాను. మీరు లక్ష్మీకృతవాస్తు యంత్రాన్ని అమర్చుకోవాలి. అమ్మాయి పెళ్లి 2008 ఆగష్టులో జరుగుతుంది.

కె.గోపాలయ్య సూళ్ళూరుపేట

* అబ్బాయికి చదువంటే అస్సలు పట్టదు. ప్లాను పంపుతున్నాను.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 6532337
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

నైరుతి ప్రహరీని సరిచేసి, ఈశాన్యంలో స్నానపు గదిని తొలగించండి. అబ్బాయికి 'పగడం' 2 క్యారెట్లు కుడి చిటికెన వ్రేలుకి పెట్టండి. ఫలితం వుంటుంది.

శ్రీవళ్ళి తడ

* ఇల్లు కట్టిన ఆర్నెల్లకే ఆయన ఉద్యోగం పోయింది.

ప్లాను ప్రకారం వాయువ్యం సెప్టిక్ ట్యాంకును తొలగించండి. నైరుతి వాకిలి తీసి ఆగ్నేయంలో పెట్టండి. మీ వారి జాతకం ప్రకారం 2007 డిసెంబరు తర్వాత సస్పెన్షన్ తొలగిపోతుంది.

బి.శ్రీనివాసరావు గూడూరు

* మా తూర్పు గోడకు ఎత్తు గోడను ప్రక్కింటాయన పెట్టించాడు. చాలా కుళ్లుబుద్ధి. మాకేమైనా అవుతుందా?

ఎవరి గోడలు వారివే కాబట్టి ఎవరి వాస్తు వారిదే. వాస్తులో మీరు కరెక్టుగా వుంటే ఎవరి బుద్ధీ మిమ్మల్ని ఏమీ చేయదు.

వి.రమణయ్య గుంటూరు

* శని దోషమట. సర్వ హానీ వుందట. నేనేమి చేయాలి?

మీ జాతకం, మీ యింటి వాస్తు ప్లాను బాగానే వున్నాయి. మీకిప్పుడు గురు దశ జరుగుతూ వుంది. సర్వ హానీ మీకు జరిగే అవకాశం ఏ మాత్రం లేదు. మోసగాళ్లను చేరనీయకండి.

అయిలయ్య ఎం.జి. హైదరాబాద్

* ఇంట్లో రోగాలు తగ్గడం లేదు. ఒకరి తర్వాత ఒకరికి - జీతం ఆస్పత్రులకే సరిపోతోంది.

మీ ప్లాను ప్రకారం నైరుతి సెప్టిక్ ట్యాంకు నాలుగు గోడలతో సహా తీసివేయండి. ఫలితం వుంటుంది.

ఆషా షేక్ నెల్లూరు

* ఆగ్నేయం వంటగది సరే - మరి వాయువ్యం వంట గదిని వాస్తులో ఎట్లా అంగీకరిస్తారు.

ఆగ్నేయం, వాయువ్యం రెండూ కాలుష్యాలు నిలవని ప్రాంతాలు. తూర్పు, ఉత్తర ఈశాన్యాలు, పశ్చిమ గాలులు ఈ ప్రాంతంపై ఒత్తిడి తెస్తాయి. శాస్త్రీయంగా వాస్తు ఈ అంశాన్ని నిరూపించిందికూడా.

కవిత

ఆదర్శం

ఏటికి ఎదురీదడం కష్టమని తెలిసినా
వెనుదీయక ఏటికి ఏదురీదే చేపపిల్ల నాకాదర్శం
ఆకులన్ని రాలిపోయినా...
నిరాశ చెందక చిగురిస్తాననే ఆశతో జీవించే మోడేనాకాదర్శం.
ఎదురుగాలి వీస్తుందని తెల్సినా...
వెనకడుగేయక ఆత్మస్థైర్యంతో నింగికెగసే పతంగం నాకాదర్శం.
చిన్నదైనా...
భవిష్యదవసరాలను ముందుగా గుర్తెరిగి పొదుపు చేసే చీమనాకాదర్శం
అంధకారాన్ని పూర్తిగా అంతం చేయలేనని తెల్సినా...
అందులో కొంతైనా తగ్గించగలననే చిరుదివ్వె నాకాదర్శం
కడలిలోని కెరటాలు ఉవ్వెత్తున లేచినా...
కష్టమని భావించక గమ్యస్థానం వైపు సాగే నావికుడే నాకాదర్శం.
అదుగదుగున ఆపదలెన్ని వచ్చినా...
ఆత్మవిశ్వాసం కోల్పోని వారందరూ నాకాదర్శం.

- గుండాల నరేంద్రబాబు, నెల్లూరు.

ఉత్తుత్తి... గ్రామీణ విద్యుద్దీకరణ పథకం!

గ్రామీణ ప్రాంతాలలో నివసించే నిరుపేదలకు వుద్దేశించిన రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ పథకంలో స్వాహా పర్వం కొనసాగుతోంది.

గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సర్వీస్ కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీల్లోని నిరుపేదలకు 125 రూపాయలకు విద్యుత్ సర్వీస్ మంజూరు చేయాలి. దరఖాస్తు చేసుకున్న ఏడు రోజులలోపు మీటర్‌తో బోర్డు, సర్వీస్ వైరును ఉచితంగా ట్రాన్స్‌కో అధికారులు వినియోగదారుడికి అందజేయాల్సి వుంటుంది. నిరుపేదలకు ఉచితంగా సర్వీస్ వైరు, బోర్డు అందజేస్తారన్న విషయం నూటికి 95 శాతం మందికి తెలియనుగాక తెలియదు.

అసలు రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ పథకం వుందన్న సంగతి గురించి ట్రాన్స్‌కో అధికారులు గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియపరచడమే లేదు. అధికారిక లెక్కల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 125 రూపాయల విద్యుత్ సర్వీస్‌లు 35వేలు ఇచ్చి వున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. గ్రామీణ విద్యుద్దీకరణ పథకంలో భాగంగా కొన్ని గ్రామాలలో మాత్రమే బోర్డు, సర్వీస్ వైరు అందజేయడం జరిగింది. ఈ విధంగా అందజేసిన సర్వీస్‌లు 10వేలు వుండొచ్చు.

ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా బోర్డు, సర్వీస్ వైరు అందజేసేందుకు తిరుపతికి చెందిన కాంట్రాక్టర్‌కు ట్రాన్స్‌కో కాంట్రాక్టు ఇచ్చింది. అయితే అనుమతి పొందిన కాంట్రాక్టర్ మాత్రం అప్పుడప్పుడు జిల్లా పర్యటనకు వచ్చినట్లు వచ్చి తిరిగి వెళ్తుంటాడు. సబ్ డివిజన్, సబ్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించే ఎడిఇ, ఇఇలను ప్రలోభ పెట్టి ఉచితంగా బోర్డు, సర్వీస్ వైరు వినియోగదారుడికి ఇవ్వక పోయినా ఇచ్చినట్లు రికార్డులలో పేర్లు నమోదు చేయించుకుంటాడీ కాంట్రాక్టర్.

ఈ రికార్డులను, దృవీకరణ పత్రాలను తీసుకెళ్లి ట్రాన్స్‌కో నుంచి లక్షలాది రూపాయల బిల్లులు మంజూరు చేయించుకుంటున్నాడు. ఈ అవినీతిలో ఎఇ స్థాయి అధికారి నుంచి ఎస్ఇ స్థాయి అధికారి వరకు భాగం వుందనాలి. జిల్లా వ్యాప్తంగా ఒకరికే కాంట్రాక్టు ఇవ్వడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు. విద్యుత్ సర్వీస్ కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేద ఎస్సీ, ఎస్టీలు స్వంత ఖర్చులతో బోర్డు, సర్వీస్ కొనుగోలు చేసుకుంటున్నామని చెబుతున్నారు. కేవలం హెల్పర్ మీటర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి 100 రూపాయలు తీసుకుంటున్నాడని చెబుతున్నారు. ఉచితంగా విద్యుత్ సర్వీస్ వైరు, బోర్డు ఇవ్వడం లేదా అని ప్రశ్నిస్తే ఉచితంగా ఎందుకిస్తారని తిరిగి ప్రశ్నిస్తున్నారు గ్రామీణ ప్రాంత ప్రజలు. దీన్నిబట్టే రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ పథకం ఏ స్థాయిలో ట్రాన్స్‌కో ఇంజినీర్లు అమలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.



విద్యుద్దీకరణ పథకం అవినీతికి కేంద్ర కార్యాలయం నెల్లూరు విద్యుత్ భవన్.

ఇటీవల పంచాల మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కేంద్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి ముగ్గురు కలిసి జిల్లా అధికారులతో కలక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కూడా నిరుపేద లైన ఎస్సీ, ఎస్టీలకు 125 రూపాయల విద్యుత్ సర్వీస్ మంజూరు చేయడంతో పాటు 35వేల మంది ఉచితంగా బోర్డులు, సర్వీస్ వైరు అందజేసినట్లు ట్రాన్స్‌కో ఎస్ఇ మునిరత్నం ముగ్గురు మంత్రులకు కాకిలెక్కలు చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర శాఖల అధికారులు రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ పథకం గ్రామాల్లో అమలు చేస్తున్నారా? అంటూ ఒకరినొకరు ప్రశ్నించుకోవడం కనిపించింది.


అధికారులకు కూడా ఈ పథకం గురించి తెలియక పోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. ఈ పథకం గురించి తెలుసుకునేందుకు టిపిగూడూరు మండలంలోని పేడూరు, పాపిరెడ్డిపాళెం,ఇందుకూరుపేట మండలంలోని కొమరిక, రాముడుపాళెం గ్రామాలను 'జమీన్‌రైతు' విలేకరుల బృందం సందర్శించడం జరిగింది. పై గ్రామాలలో పలువురు కొత్తగా విద్యుత్ సర్వీస్‌లు తీసుకున్నారు. వీరందరు కూడా రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ పథకం కింద బోర్డు, సర్వీస్ వైరు అందజేయలేదని స్పష్టం చేశారు. ఉచితంగా సర్వీస్‌వైరు, బోర్డు

తొరవ 14వ పేజీలో

సినిమా సమీక్ష
అల్లూరు రహీం

రాజుభాయ్... పెద్ద బండ!

తన రెండవ కుమారుడు మనోజ్ కుమార్‌ను హీరోను చేయను విలక్షణ నటుడు మోహన్‌బాబు నానాపాట్లు పడుతున్నాడు. ఇప్పటికే మనోజ్‌ను హీరోగా పెట్టి తీసిన చిత్రాలు దొంగ... దొంగది, శ్రీ పరాజయం పాలయ్యాయి. ముచ్చటగా మూడోసారి తమిళంలో ఓ మోస్తరుగా ఆడిన 'సిత్తిరమ్ పేసుదడి' చిత్రాన్ని రాజుభాయ్ పేరిట మనోజ్‌కుమార్‌ను హీరోగా పెట్టి తీసినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ చిత్ర కథలో బలం లేదు. వాస్తవం చెప్పాలంటే రాజుభాయ్ పాత్రకు మనోజ్‌కుమార్ చాలలేదు. అసలీ చిత్రంలో హీరోను రాజుభాయ్ అంటూ ఎవరూ పిలవరు. హీరోయిన్ ఈటీవి సీరియల్‌లో నటించే అస్మితను పోలి వుండడంతో చిత్ర విజయానికి ఆమె ఏ మాత్రం ఉపయోగ పడలేదు. యువన్ శంకర్‌రాజా సంగీతం కూర్చిన బాణీలు ఈ చిత్రం తమిళ మాతృకను పోలి వున్నాయి. కొరమేను... సొర చేపల కళ్యాణమంటూ సాగే పాటను డ్యాన్సర్ అందచందాలు చూస్తూ చూడొచ్చు. నీకోసం పిల్లా పిల్లా చరణంతో సాగే పాటను తమిళ పాట అనొచ్చు. అయితే రామ్‌లక్ష్మణ్ ఈ చిత్రం కోసం కంపోజ్ చేసిన ఫైట్స్ బాగున్నాయి. రత్నం వ్రాసిన మాటల్లో కొన్ని ఆలోచింపజేస్తాయి. ఈ కాలంలో రౌడీయిజమే హీరోయిజం, మగవారికి ముందు చూపు... ఆడదానికి వెనుకచూపు అవసరం. ప్రేమంటే అమ్మాయిని ప్రేమించడమే కాదు. ఆ అమ్మాయి కోసం ఏదైనా చేయాలనేది వీటిలో కొన్ని. నిలువెల్లా రాక్షసత్వం తొణికిసలాడుతూ తెరపై కనిపించే తమిళ విలన్ దండాయుధపాణి ఈ సినిమాలో ప్రతి నాయకుని పాత్రను మంచినీళ్ల మర్యాదగా పోషించాడు. ఇతని క్రూరత్వం ముందు హీరో హీరోయిజం పలు సన్నివేశాల్లో డస్సిపోయింది. బ్రహ్మానందం, సునీల్, రఘుబాబు, ఆలీ, ఎంఎస్ నారాయణ కేవలం కామెడీ ట్రాక్ వాడుకొన్నారే తప్ప వారిపై చిత్రీకరించిన సన్నివేశాలు చిత్రకథలో కలవవు. తమిళ దర్శకుడు మిస్కిల్ మాదిరి తెలుగు దర్శకుడు సూర్యకిరణ్ ఈ చిత్రానికి సంపూర్ణ న్యాయం చేకూర్చడంలో విఫలమవ్వడంతో 'రాజుభాయ్' జనరంజకంగా లేదు. మనోజ్‌కుమార్ తన స్థాయికి సరితూగే కథతో చిత్రాలు తీస్తే తప్ప అతను హీరోగా నిలదొక్కుకోవడం కష్టమే. ఇక చిత్ర కథలోనికివెళ్తే ఆవారాగా తిరిగే రాజు (మనోజ్), బాబూజీ (దండాయుధపాణి) కుమారుడు వసంత్‌ను ప్రాణాపాయం నుంచి రక్షించడంతో అతన్ని తన గ్యాంగ్‌లో పెట్టుకొంటాడు. తల్లి లేకుండా పోవడంతో తనికెళ్ల భరణి హీరోయిన్ అంజలి (షీల)ను అపురూపంగా పెంచుతుంటాడు. విశాఖపట్నం రోడ్లపై నాలుగైదు సార్లు, హీరో హీరోయిన్లు రెట్టించుకొంటారు. హీరోపై ఆవేశం పట్టలేని హీరోయిన్ అతన్ని ఓసారి కత్తితో పొడుస్తుంది. ఈ సంఘటనతోనే ఇద్దరి మధ్య ప్రేమ పుడుతుంది. రోడ్ సైడ్ రోమియో (రఘుబాబు) హీరోయిన్‌ను ఇబ్బంది పెట్టే క్రమంలో హీరో అద్భుతదక్షతతో ఆ గ్యాంగ్ హీరోను పొడిచేస్తారు. హాస్పిటల్‌లో హీరోకు శుశ్రూషలు చేసే అంజలి ఎందుకు రౌడీవయ్యావని అడుగుతుంది. ఆ సమయంలో రాజు తన కుటుంబ నేపథ్యం చెబుతాడు. అంజలి తన కోసం రాజును మారమనడంతో బాబూజీ గ్యాంగ్ నుంచి బయటకు వచ్చి విశాఖ బీచ్ తీరంలో బొమ్మల అమ్మకాన్ని ప్రారంభిస్తాడు. రాజు తనను ప్రేమిస్తున్న విషయం అంజలి, తనికెళ్ల భరణికి చెప్పడంతో వీరిద్దరి పెళ్లికి తాంబూలాలు మార్చుకొంటారు. ఈ సమయంలోనే వ్యభిచార గృహాల దగ్గర రాజు పట్టుపడతాడు. దీన్ని కళ్లారా చూసిన అంజలి తెగబాధ పడిపోతూంది. రాజుతో పెళ్లి వద్దంటుంది. పెళ్లి ఆగిందని తనికెళ్ల భరణి ఉరేసుకొని చచ్చిపోయాడనుకొంటారు. కాని ఈ మరణం వెనుకదాగిన ట్విస్ట్ చిత్రం చివరన పేలవంగా చెప్పబడి తనికెళ్ల భరణి క్యారక్టర్‌ను నిజంగానే చంపేస్తుంది. అంజలి దూరం కావడంతో రాజు మళ్లీ బాబూజీ గ్యాంగ్‌లో చేరుతాడు. అంజలి మరొకరిని పెళ్లి చేసుకోను సిద్ధపడినప్పుడు, బాబూజీ కొడుకు వసంత్ తాను అంజలిని ప్రేమిస్తున్నట్లు తండ్రికి చెబుతాడు. దీంతో ఆయన అంజలిని బలవంతంగానైనా తన కోడలిని చేసుకోవాలంటాడు. దీన్ని రాజు ప్రతిఘటిస్తాడు. వసంత్‌ను కిడ్నాప్ చేస్తాడు. చివరి సన్నివేశాల్లో అంజలికి రాజు వ్యభిచార గృహం వద్ద ఎందుకు అరెస్ట్ కాబడ్డాడన్న నిజంతో పాటు తండ్రి మరణానికి కారణం తెలుస్తుంది. రాజు దరిచేరను వచ్చేసరికే బాబూజీ అతన్ని పొడిచేస్తాడు. కాని అంజలి, రాజుల మధ్య ప్రేమ వ్యవహారం తెలుసుకొని హాస్పిటల్‌లో చేర్చడంతో చిత్రం ముగుస్తుంది. తల నొప్పి బిళ్లను జేబులో పెట్టుకొని ఈ సినిమాకు వెళ్లొచ్చు.




రాజుభాయ్ చిత్రంలో మనోజ్‌కుమార్, షీల.



మారిన ఎన్టీఆర్

ఈ మధ్య మంచి సినిమాలు లేకపోవడంతో పాటు ఒళ్లు బాగా పెరిగిన ఎన్టీఆర్ అమెరికా వెళ్లి ఒళ్లు తగ్గించి మళ్ళీ మామూలు మనిషి అయ్యాడు. అప్పటి నుంచి గంటల తరబడి వ్యాయామం చేస్తున్నాడు. దేవాలయాలను తరచుగా సందర్శిస్తూ దైవభక్తి పెంపొందించుకొంటున్నాడు. ప్రస్తుతం నటిస్తున్న యమగోల చిత్రం హిట్‌కాను శ్రమిస్తున్నాడు. ఎన్టీఆర్ గ్లామర్‌ను ఇదే తరహాలో నిలబెట్టుకొంటే తిరుగుండక పోవచ్చు.

అతనంటే ఇష్టం



సల్మాన్‌ఖాన్ జైలులో వున్నపుడు జైలుకెళ్లి పరామర్శించి బాగా దగ్గరైన కత్రినా కైఫ్ ఇటీవల షారూఖ్‌ఖాన్ నిర్వహిస్తున్న 'కౌన్ బనేగా కరోడ్‌పతి' కార్యక్రమంలో పాల్గొనింది. ఈ సందర్భంగా తనకు హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ బాలే ఇష్టమని ప్రకటించింది. ఈ మాటలు అందరినీ ఆశ్చర్య పరిచాయి. నమస్తే లండన్ చిత్రం తర్వాత ఆ సినిమా హీరో అక్షయ్‌కుమార్‌తో ఆమె డేటింగ్ చేస్తున్నదని, ఆ సినిమా షూటింగ్‌లో ఇద్దరి మధ్యా చనువు బాగా పెరిగింద నేది ప్రచారం. ఈ విషయమై కత్రినా మాట్లాడుతూ తనకు అక్షయ్, సల్మాన్‌తో సంబంధాలు లేవంది. ఈ మాటలు సల్మాన్‌ను బాగా ఇబ్బంది పెట్టినట్లు బాలీవుడ్‌లో గుసగుసలు విన్పిస్తున్నాయి.

నేనే... నెంబర్‌వన్!

తెలుగులో అదృష్టం కలిసిరాక పోయినా తమిళ పరిశ్రమలో చాలా బిజీగా వుంది నమిత. హీరోయిన్లు త్రిష, ఆసిన్, శ్రియలతో పోటీపడుతూ విజయ్‌కాంత్, శరత్‌కుమార్, సత్యరాజ్



వంటి సీనియర్లతోనూ విజయ్, అజిత్, శింబు వంటి జూనియర్ల సరసనా నటిస్తుంది. ఈ యేడాది అత్యధిక చిత్రాల్లో నటించిన హీరోయిన్‌గా ఘనతను తన స్వంతం చేసుకొంది నమిత. ఈ విషయాలను వివరిస్తూ నేను ముంబాయి నుంచి వచ్చాను. తమిళంలో మొదట్లో ఒక వెలుగు వెలిగినా మధ్యలో ఇబ్బందులొచ్చాయి. వీటిని అధిగమించి మళ్లీ బిజీ అయ్యాను. కేవలం అవకాశాల కోసమే 12 కిలోల బరువు తగ్గాను. ఈ మధ్య కాలంలో కొన్ని వ్యాంప్ తరహా పాటల్లో డ్యాన్స్ చేసిన మాట నిజమే. ఇక అలా కనపడను. నన్ను చూసి చాలామంది రాజకీయాల్లోకి వస్తారా? అని అడుగుతున్నారు. నాకు అలాంటి వుద్దేశమే లేదు. నా తక్షణ కర్తవ్యం నెంబర్‌వన్ స్థానానికి చేరుకోవడమేనంది.

మల్లికా... మజాకానా?

హాట్ అండ్ బోల్డ్ గాళ్ మల్లికా షెరావత్ ఈ మధ్య వార్తలలోని వ్యక్తి కాకపోయినా ఆమెకు డిమాండ్ తగ్గ లేదు. హాలీవుడ్‌లో ఒక చిత్రంలోనూ, హిమేశ్ రేష్మియా హిందీలో తీస్తున్న



చిత్రంలో నటిస్తూంది. ఆమె సన్నిహిత వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రంలో ఆమె ఓ పవర్‌ఫుల్ ప్రతినాయకురాలి పాత్ర పోషిస్తోంది. కేవలం పది నిమిషాల పాటు తెరపై ఈ చిత్రంలో కనపడే మల్లికా పారితోషికం అక్షరాలా కోటిన్నర రూపాయలు. ఈ చిత్రంలో హిమేశ్‌కు తోడీగా తాజా అందాలతార హన్సిక మొత్వాని నటిస్తుంది. మరి ఈ సోయగం మల్లికను సవాలు చేస్తుందో దాసోహమంటుందో... సినిమా రిలీజైతే కానీ తెలీదు.



అందాల బొమ్మలం!

శ్లోకం, అదిరిందయ్యా చంద్రం, పౌర్ణమి, గౌతం ఎస్ఎస్సి, బ్రహ్మ చిత్రాల్లో హీరోయిన్ మధుశర్మ హీరోయిన్లు అందాల బొమ్మలే అంటోంది. ఈ విషయమై మాట్లాడుతూ నాకు ఫెర్ఫార్మెన్స్ రోల్ చేయాలని వుంది. ఇప్పుడు మీరు చూస్తున్న నటనకంటే ఎక్కువ ప్రతిభ నాలో వుంది. నాలోని టాలెంట్‌ను గుర్తించి దర్శకుడు మంచి పాత్రలిస్తే నా కెపాసిటీని నిరూపించుకొంటాను. కానీ అన్ని చిత్రాల్లో గ్లామర్ పాత్రలే ఇస్తున్నారు. అందాలను కాపాడుకోను కొన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నాను. యోగా, వ్యాయామం చేస్తాను. ఎక్కువ సేపు తాగు తుంటాను. అయితే డైట్‌ను మాత్రం కంట్రోల్ చేయనంది.

పెళ్లిప్పుడేనా?



ఒకటిన్నర సంవత్సరం తర్వాత హీరో తరుణ్ మళ్లీ ముఖానికి రంగు పూసుకొన్నాడు. సూపర్‌గుడ్ ఫిలిమ్స్ తరుణ్ హీరోగా తమిళంలో హిట్ అయిన 'పొన్నుగై దేశం' చిత్రాన్ని రీమేక్ చేస్తుంది. షూటింగ్ గ్యాప్‌లో తరుణ్‌ను పలకరించి కెరీర్‌లో గ్యాప్ రావడానికి కారణమడిగాను. దీనికి సమాధానంగా అన్నీ మనం ఊహించినట్టే జరగవు కదా. నా విషయంలోనూ అదే జరిగింది. ఎంతో జాగ్రత్తగా మంచి స్క్రిప్ట్‌తో రూపొందించిన కొన్ని చిత్రాలు ప్రేక్షకులు తిరస్కరించారు. దీంతో గ్యాప్ తీసుకోవలసి వచ్చింది. నా పెళ్లి గూర్చి వచ్చిన వార్తలన్నీ అబద్దాలే. పెళ్లి చేసుకొనే వయసు ఇంకా దాటి పోలేదు. ప్రస్తుతానికి నా దృష్టంతా కెరీర్ మీదేనన్నాడు.

ఎబ్బెట్టుగా కనపడను

పెళ్లైన కొత్తలో చిత్రం హీరోయిన్ ప్రియమణి కెరీర్‌కు ప్రాణం పోసిందనాలి. ఈ చిత్ర విజయం తర్వాత తెలుగులో మూడు కొత్త చిత్రాల్లో నటించే అవకాశం దొరికింది. ఆమె నటించిన తమిళ చిత్రం పరుత్తి వీరన్ విజయవంతం కావడంతో అక్కడా అవకాశాలు దొరుకుతున్నాయి. టాప్ చిత్రం షూటింగ్ గ్యాప్‌లో ప్రియమణి పిచ్చాపాటీగా మాట్లాడింది. ఒకవేళ సినీ నటి కాకపోయి వుంటే ఏం చేసేవారంటే; ఎయిర్ హోస్టెస్ అయ్యేదాన్ని. అదీకాకపోతే ఏ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సో చేసేదాన్ని. కాని అన్నింటికంటే తనకు నచ్చిన వుద్యోగం టీచరంది. ఎక్స్‌పోజింగ్‌పై మొగ్గు చూపిస్తున్నట్లుందే అంటే సినిమా అంటే గ్లామర్. ఇక్కడ గ్లామర్ పాత్రలు చేయనని మడిగట్టుక్కూర్చుంటే కుదరదు. కానీ దానికి ఓ హద్దు వుంటుంది. అందుకే నేనెప్పుడూ నాకు సౌకర్యంగా వుండే దుస్తులనే ఎంపిక చేసుకుంటాను. నా శరీర సౌష్ఠవానికి మరీ ఎబ్బెట్టుగా వుంటాయనిపిస్తే వేసుకోనని నిరాకరిస్తానంది. వసంత కోకిల చిత్రంలో శ్రీదేవి చేసిన పాత్రను పోలిన పాత్రను పోషించడం జీవితాశయమంటుంది.




సిటీ కేబుల్ సూపర్ తంబోల

జమీన్‌రైతు, సిటీ కేబుల్ (ఎసిఎన్‌టివి ఛానల్)

సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు GEM ఛానల్‌లో సూపర్ తంబోల గేమ్ ప్రసారమౌతుంది!

ఫుల్ హౌస్‌కు బహుమతి
కలర్ టివి



మూడు 'రో'లకు మూడు బహుమతులు
'టాప్ రో' విజేతకు సెల్‌ఫోన్
'మిడిల్ రో' విజేతకు ఇన్‌స్టెంట్ వాటర్ హీటర్
'బాటమ్ రో' విజేతకు గిఫ్ట్ ఓచర్

ఈ గేమ్‌లో పాల్గొనడం చాలా సులభం. జమీన్‌రైతు వారపత్రికతో పాటుగా లభించే గేమ్ కూపన్ సేకరించండి. ప్రతి టిక్కెట్‌పైన సీరియల్ నంబరు, గేమ్ ఆడవలసిన తేది వుంటాయి. టివి ఛానల్‌లో యాంకర్ ప్రకటించే నంబర్లను మీ దగ్గరున్న టిక్కెట్‌లోని నంబర్లతో పోల్చుకోవాలి. ఆమె చెప్పిన నంబరు మీ టిక్కెట్‌లో వుంటే - పేనాతో గుర్తు పెట్టండి! ఇట్లా గుర్తు పెట్టిన నంబర్లు ఒక వరుసకు సరిపోతే - ఒక 'రో' పూర్తి అయినట్లు లెక్క; మొత్తం మూడు వరుసలలోని నంబర్లకు సరిపోతే, ఫుల్ హౌస్ గెల్చుకున్నట్లు లెక్క. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తి కాగానే 2332399 నంబరుకు ఫోన్ చేసి, మీ టిక్కెట్ నంబరు చెప్పాలి. ఎవరు ముందుగా ఫోన్ చేస్తే వారికే బహుమతి. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తికాక మునుపే ఫోన్ చేస్తే - కంప్యూటర్‌లో ఆ విషయం తెలిసిపోతుంది. తప్పుడు సమాచారం ఇచ్చిన టిక్కెట్లు బహుమతికి అనర్హమౌతాయి. అందువల్ల ఆ పొరపాటు చేయవద్దు. తతిమా వివరాలు టిక్కెట్ వెనుకభాగంలో వున్నాయి.

జమీన్‌రైతు వార పత్రికలో మాత్రమే తంబోల టిక్కెట్లు లభిస్తాయి.

మక్కా మసీదులో పేలుళ్లకు బాధ్యులెవరు?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు బాటన వదుస్తుంటే... ఆంధ్రా పోలీసులు మాత్రం అమెరికా విధానాలు తూచా తప్పకుండా పాటిస్తున్నాను. అందుకే సాయిబాబా గుడి వద్ద బాంబు పేలినా, మక్కా మసీదులో బాంబు పేలినా మన పోలీసుల అనుమానాలు ఒకవైపే సాగుతున్నాయి. 9/11 తర్వాత మొత్తం అమెరికా ఆలోచనలన్నీ ఒకే మూసలో సాగుతున్నాయి. అమెరికా అనుమానాలు చాలాసార్లు తప్పని తేలినా అదే నిజం అంటూ ప్రపంచాన్ని నమ్మ

బలుకుతున్నది ఆ దేశం. ఇప్పుడు మన పోలీసులు కూడా అదే దారిలో నడుస్తున్నారు. మక్కా మసీదులో బాంబు పేలిన రెండు గంటల్లోనే నేరస్తులెవ్వరో సిటీ పోలీసులు చెప్పేశారు. తమ అనుమానాలనే నిజాలుగా ప్రచారం చేయడానికి పోలీసులు ప్రసార

కళ్లెదుటి విచారణ చేయకుండా బాంబు పేలుళ్లకు బాధ్యులు ఫలానా అని హైదరాబాద్ పోలీసులు చెప్పేశారు.

సాధనాలను చక్కగా ఉపయోగించుకొంటున్నారు. ప్రసార సాధనాల ద్వారా తమ ఆలోచనలు, అనుమానాలకు అనుగుణంగా ప్రజాభిప్రాయాన్ని మలుస్తున్నారు. ఒక నేరం జరిగినపుడు పోలీసులు ఏం చేయాలి? దాన్ని ముందు పరిశోధించాలి. పరిశోధనలో తేలిన నిజాల్ని నిగ్గుతేల్చాలి. నిజమైన నేరస్తుల్ని పట్టుకోవాలి. వారిని కోర్టుకు హాజరు పరచాలి. వారిపై అభియోగాలను మోపాలి. వాటిని రుజువు చేయాలి. ఆ తర్వాత దోషిగా తేలిన వారిని ఎందుకు శిక్షించాలో ఆధారాలు కోర్టుకు ఇవ్వాలి. అప్పుడు కోర్టు దోషుల్ని తేల్చి, వారికి శిక్ష విధిస్తుంది. రాజ్యాంగ బద్ధమైన సంస్థలు పని చేయాల్సిన తీరు ఇది.

మే నెల 18వ తేదీన శుక్రవారం నమాజ్ జరుగుతుండగా మక్కా మసీదులో బాంబు పేలి తొమ్మిది మంది మరణించారు. ఆ తర్వాత పోలీసు కాల్పుల్లో మరో అయిదుగురు అమాయకులు ప్రాణాలు విడిచారు. మరి ఇంతటి దారుణమైన, తీవ్రమైన నేరం విషయంలో హైదరాబాద్ నగర పోలీసులు రాజ్యాంగబద్ధంగా చేయాల్సిన పని చేశారా? లేదు. బాంబు పేలిన కొద్ది గంటలకే అందుకు బాధ్యులెవ్వరో పత్రికలకు చెప్పేశారు. రోజుకొక వ్యక్తి పేరు, రోజుకొక సంస్థ పేరు పత్రికలకు విడుదల చేశారు. తమ అనుమానాలకు, ఆలోచనలకు అనుగుణంగా కథలు ప్రచారం చేస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా చేయాల్సిన పనులు, పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు మరచిపోయారు. మూస ఆలోచన ఒకటి ఎప్పుడో సిద్ధమైంది. ఇక ప్రతి నేరాన్ని ఇదే మూసలోంచి చూస్తున్నారు.

ఇరాక్‌పై అమెరికా చేసిన ఆరోపణలు తప్పని తేలాయి. గుజరాత్‌లో ఊచకోతకు పౌర సమాజం, దేశ అత్యున్నత న్యాయస్థానం ఎవర్ని దోషులుగా నిలబెడుతున్నారో చూస్తున్నాం. సోహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ బూటకపు ఎన్‌కౌంటరని తేలిపోయింది. అందుకు ఇద్దరు ఐపిఎస్ అధికారులు జైలు పాలయ్యారు. విచిత్రం ఏమిటంటే ఆంధ్ర పోలీసులు మాత్రం ఇంకా అదే ధోరణిలో వున్నారు. దీనివల్ల భిన్నమైన ఆలోచనలు, భిన్నాభిప్రాయాలు సమాధి అవుతాయి. చట్టబద్ధమైన పాలన చట్టుబండలవుతుంది.

మక్కా మసీదులో బాంబులు పేలడం దారుణమైన విషయం. అదీ ముస్లింలు పవిత్రంగా భావించే శుక్రవారం ప్రార్థనలు జరుగుతుండగా. అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి. ఇంతకీ అలాంటి దారుణానికి పాల్పడింది ఎవ్వరు? ఫలానా వాళ్ళు అని చెప్పడానికి బలమైన సాక్ష్యాలున్నాయా? వాటిని రుజువు చేశారా? అలాంటివేవీ జరగలేదు. తమ అపోహలనే పోలీసులు నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.

మక్కా మసీదు సంఘటన వంటి నేరాన్ని నేర నిరూపణ శాస్త్రం ఎలా పరిష్కరించాలో ఒకసారి పరిశీలిద్దాం. నిజానికి ఈ సంఘటనకు ఎలాంటి కారణాలైనా ఉండవచ్చు

* వ్యక్తుల మధ్య ద్వేషం.
* ఆర్థికపరమైన స్వలాభం.
* మరొక విషయం నుంచి ప్రజల దృష్టి మళ్ళించడం.
* రాజకీయపరమైన ఇతర కారణాలు.
* సోహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్‌లో గుజరాత్ ప్రభుత్వం ఆంధ్ర పోలీసుల్ని ఇరికించడం.
* గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు.
* పాతబస్తీలో మజ్లిస్ పార్టీ, మార్క్సిస్టు పార్టీల మధ్య కొనసాగుతున్న జగడం.



శాంతి కపోతాల నిలయం హైదరాబాద్ మక్కా మసీదు



చార్మినార్ వద్ద పోలీసుల హడావుడి

ఇలా మక్కా మసీదు బాంబు పేలుడుకు ఎన్నో కారణాలుండవచ్చు. వాటన్నింటి జాబితా సిద్ధం చేసుకోవాలి. అన్ని కోణాల నుంచి పరిశోధిస్తూ కాదని తేలిన కోణాల్ని కొట్టిపారేస్తూ నేరం వెనుక ఉన్న అసలైన కోణాన్ని, "మోటివ్"ను నిర్ధారించాలి. మరి హైదరాబాద్ పోలీసులు ఆ పని చేశారా? లేదు. అలా చేయలేదు. తమ వద్దనున్న పాత మూసలోంచే చూశారు. దాన్ని బలపరిచే, దానికి అనుగుణమైన ఆధారాల కోసమే వెదుకుతున్నారు. అంటే... మన పోలీసులు అపలైన, నిజమైన "పోలీసింగ్"ను మరచిపోయారన్నమాట.

రాజకీయ నాయకులకు రక్షణ కల్పించడం, నక్సలైట్లను అణచడం, ఈ రెండే ఇవ్వాళ మన పోలీసుల తక్షణ కర్తవ్యాలు, ప్రధాన లక్ష్యాలు అయిపోయాయి. పాలక వర్గాల ప్రయోజనాలకు కొమ్ముకాసే ఇలాంటి కర్తవ్యాలు, లక్ష్యాల కోసమైతే పోలీసులకు తిరుగులేని అధికారాలు లభిస్తున్నాయి. అంతే తప్ప ప్రజల ధన – మాన – ప్రాణాలకు రక్షణ కల్పించడానికి మాత్రం పోలీసులు అస్సలు విలువ ఇవ్వని పరిస్థితి. దీని వల్ల చివరకు జరిగేదేమంటే... శాస్త్రీయమైన నేర పరిశోధన అనేది సోదిలోకి రాకుండా పోతుంది.

"పోలీసింగ్" పరిస్థితి అలా ఉంటే... ఇక "ఇంటెలిజెన్స్" ఎలా తయారయ్యిందో చూద్దాం. "ఇంటెలిజెన్స్" అంటే రహస్య సమాచార సేకరణ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇంటర్‌పోల్ వంటి అంతర్జాతీయ సంస్థలు, మిత్రదేశాల ఇంటెలిజెన్స్ సంస్థలు ఈ రహస్య సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకుంటూ ఉంటాయి. మన రాష్ట్ర ఇంటెలిజెన్స్ తక్షణ ప్రాధాన్యాలు ఎలా ఉన్నాయి. మొదట నక్సలైట్ల సమాచారం. ఆ తర్వాత అధికారంలో ఉన్న పార్టీకి అవసరమైన రహస్య రాజకీయ సమాచారం సేకరణే మన ఇంటెలిజెన్స్ విభాగాల ఏకైక విధిగా మారిపోయింది. అంతకు మించి ప్రజల ప్రయోజనాలకు, ప్రజల రక్షణకు సంబంధించిన రహస్య సమాచార సేకరణకు వీరు విలువ ఇవ్వని పరిస్థితి. అందుకే ఆంధ్ర ప్రదేశ్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించి కేంద్ర సంస్థ నుంచి ఉప్పందినా పక్కన పడేశారు. ఇప్పుడేమో కచ్చితంగా మక్కా మసీదు అని మాకు తెలియలేదే అంటూ అమాయకంగా ఎదురు ప్రశ్న వేస్తున్నారు. ఒకవేళ కేంద్రం అందించిన ఉప్పందుకున్నా... అందుకు తగ్గ ముందు జాగ్రత్త

మన రాష్ట్రంలో జరిగింది ఇదే. చంద్రబాబు హయాంలో హైదరాబాద్ పాతబస్తీలో ఎందర్ని ఇలా మాయం చేశారో తెలీదా? మరి ఆయా కుటుంబాల్లో రాజ్య వ్యవస్థపైన కసి పేరుకోదా? అందుకు బాధ్యులు ఎవ్వరు? అలాంటి కసిని సామ్మూ చేసుకోడానికి దేశ, విదేశీ దుష్టశక్తులు ఎన్నో పొంచి ఉన్నాయి కదా ! అలాంటి శక్తులకు అవకాశం ఇచ్చినట్లు కాదా!

ఒక రకంగా చెప్పాలంటే నక్సలైట్ల ఉద్యమంలాంటిదే ఇది కూడా. గ్రామాల్లో పేరుకుంటున్న కసి నక్సల్ దారిపడుతుంటే... పాతబస్తీలో రేగుతున్న చిచ్చు ఉగ్రవాదం దారిపట్టవచ్చు. అందుకు మొత్తంగా ఒక వర్గం ప్రజలపైనే ఉగ్రవాదం ముద్ర వేయలేం కదా! కేవలం ఉగ్రవాదం ముద్రవేసి ఆ వర్గం ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ కల్పించవలసిన రాజ్యాంగబద్ధమైన కర్తవ్యం నుంచి ప్రభుత్వం తప్పించుకోవడం సాధ్యం కాదు గదా !

ఒకవైపు గాయపడ్డ మనసుకు స్వాంతన ఇవ్వాల్సిందిపోయి హైదరాబాద్ పోలీసులు ఆ గాయాన్నే మరింతగా కెలికారు. బాంబు పేలుడు తర్వాత గాయపడి ఉన్న ముస్లిం సమాజం మానసిక స్థితిని పోలీసుల కాల్పులు మరింతగా గాయపరిచాయి. కాల్పుల గురించి ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పినా... పోలీసులు తప్పు చేశారని అన్నా.. అలాంటిదేమీ లేదని హోంమంత్రి ప్రకటించారు. అంటే... తప్పు చేస్తే ఒప్పుకునేంత పెద్ద మనసు మన వ్యవస్థకు ఉండకూడదా? అలా ఉండకూడదని ప్రజలనుకున్న రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వాన్ని శాసిస్తున్నది ఎవ్వరు?

శ్రీ సన్నిధి ఫ్యాషన్స్

8వ పేజీ కొరవ

గానే ఆకట్టుకొనేలా వున్నాయి. ఈ వర్క్ షర్టులు రెండు వందల నుంచి శ్రీ సన్నిధి ఫ్యాషన్స్‌లో దొరుకుతున్నాయి. ఇక యువతను ఉర్రూతలూగిస్తున్న మల్టీ పాకెట్ ప్యాంట్ల గురించి చెప్పనవసరం లేదు. క్రిష్ సినిమాలో హీరో హృతిక్‌రోషన్ ధరించిన మల్టీపాకెట్లు గల కార్గో ప్యాంట్లకు ఎంతో క్రేజ్ వుంది. వాటిలోనూ ఎంబ్రాయిడరీ ప్యాంట్లు, జిప్‌ఫ్రెప్ కార్గోలు, లూజ్‌ఫిట్ కార్గోలు, బూట్‌కట్ ప్యాంట్లు ఎన్నెన్నో రకాలు అందుబాటులో వున్నాయని శ్రీ సన్నిధి ఫ్యాషన్స్ నిర్వాహకులు వి.భార్గవ్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డిలు చెప్పారు.

డిఇఓ ఆదేశాలు

6వ పేజీ కొరవ

సెటిల్‌మెంట్ స్థలాలు ఆక్రమణలకు గురౌతున్నాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంకటగిరి ఉపాధ్యాయులు సొసైటీ స్థలాలను కొనుగోలు చేయగా వాటిని ఆక్రమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలను సైతం ఆక్రమించుకొని శ్లాబ్‌లు వేస్తున్నారని ప్రజలు గగ్గోలు పెట్టడంతో రాజ్యలక్ష్మమ్మ స్పందించారు.

చాకిరేవు

9వ పేజీ కొరవ

రూపాయలకు పైగా పలుకుతుంది. రజకులను ఏదో ఒక విధంగా ప్రలోభపెట్టి ఈ స్థలంలో కొంత భాగాన్ని ఆక్రమించుకొనేందుకు రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రంగంలోకి దిగి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. రజకులు మాత్రం వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ 'చాకిరేవు'ను ఎట్టి పరిస్థితులలో అన్యాక్రాంతం కానీయమని ప్రతిన బూనుతున్నారు.

విద్యుద్దీకరణ

11వ పేజీ కొరవ

అందజేయలేదని ట్రాన్స్‌కో ఎఇ, వైర్‌మెన్‌లను ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారు. విద్యుత్ భవన్‌లోని ట్రాన్స్‌కో కార్యాలయంలో కన్‌స్ట్రక్షన్ విభాగంలో విధులు నిర్వహించి డిఇ; రాజీవ్‌గాంధీ విద్యుద్దీకరణ పథకాన్ని పర్యవేక్షిస్తుంటాడు. ఈ డిఇ కూడా కార్యాలయం దాటి గ్రామీణ ప్రాంతాలను సందర్శించిన దాఖలాలు లేవు.

ఫ్లెక్స్‌బోర్డులు

8వ పేజీ కొరవ

బ్యానర్లను, దీనిపై వున్న పెయింట్‌ను ఆరబెట్టేందుకు సమయం కావాల్సి వచ్చేది. సాంకేతికంగా వచ్చిన మార్పులు అన్నింటిపై ప్రభావం చూపినట్లే బ్యానర్ల తయారీలోనూ కంప్యూటర్ల రంగప్రవేశంతో అనేక మార్పులు వచ్చాయి. గుడ్డతో తయారు చేసే బ్యానర్ల స్థానంలో ఫ్లెక్స్ బ్యానర్లు వచ్చేశాయి. సింథటిక్, ఫైబర్ మెటీరియల్‌తో ఫ్లెక్స్ బోర్డులు తయారవుతున్నాయి. చైనా నుంచి దిగుమతి చేసుకున్న యంత్రాలతో ఫ్లెక్స్ బ్యానర్ల తయారీ సులభతరం కావడంతో పాటు త్వరితగతిన బ్యానర్లను కోరుకొన్న విధంగా తయారు చేసుకొనే సదుపాయం వుంది. ఈ సరికొత్త ఫ్లెక్స్ ముద్రణను సాల్వింట్ ఇంక్ ప్రింటింగ్ అంటారు. కంప్యూటర్‌లో కావలసిన విధంగా, కోరుకొన్న రంగులతో డిజైన్ చేయించుకొన్న తర్వాత దానిని మిషన్‌కు అనుసంధానం చేస్తారు. నిముషాల్లో ఫ్లెక్స్ బ్యానర్ సిద్ధం అవుతుంది.

ఇందిరప్రభ

5వ పేజీ కొరవ

సంవత్సరాలలో సుమారు 20కోట్ల రూపాయలు నాబార్డు నిధులు జిల్లాకు విడుదలయ్యాయి. ఈ పథకం వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరుకు ముగియనుంది.


మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, ఆత్మకూరు తదితర మండలాల్లో ఇందిరప్రభ పథకం లక్ష్యాలు సాధించడంలో నీరుగారి పోయింది. ఈ ప్రాంతాలలో అధికార పార్టీకి చెందిన నాయకులు, కాంట్రాక్టర్ల అవతారమెత్తి కూలీల చేత చేయించాల్సిన పనులు యంత్రాల చేత చేయించి ఈ పథకం పుట్టేశాన్ని దెబ్బతీశారు. ఇందుకు కొందరు అధికారుల సహాయసహకారాలు పుష్కలంగా అందాయి.

ఇందిరప్రభ పథకం ద్వారా ప్రభుత్వం ఎకరాకు ఎన్ని నిధులు మంజూరు చేస్తుంది, వాటి ఖర్చులు, వివరాల గురించి లబ్ధిదారులను జర్నలిస్టులు అడిగితే తమకు తెలియదని దిక్కు మొహం వేశారు.

తెలుగుదేశం

మొదటి పేజీ కొరవ

దన్న భయం కూడా అధిష్టానానికి లేకపోలేదు. అందుకే ఈ రెండేళ్లు పార్టీ కోసం ఎవరు గట్టిగా కృషి చేస్తారో వారికి మార్కులు వేసి వారి 'కష్టం' ఆధారంగా టిక్కెట్లు ఇస్తామని చంద్రబాబు బుజ్జగించే అవకాశం ఉందంటున్నారు.



శ్రీ మోగుంట మిహిధర్‌రెడ్డి

చతుర్థ వర్ధంతి

అనురాగ ఆప్యాయతలకు మారుపేరైన మీరు మా నుండి భౌతికంగా దూరమై 4 సంll లు గడిచాయి. మీ పవిత్ర ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

జననం : 22-1-1956

మరణం : 29-5-2003

కుటుంబ సభ్యులు

NIPPO

BATTERIES TORCHES

Get more out of Life



TUV CERT EN ISO 9001

Technology from MATSUSHITA ELECTRIC Japan.



Dr.SRK. (E.M.) HIGH SCHOOL

(Recognised by the Govt of A.P.)

Magunta Layout, Nellore - 524 003. Ph: 2325199

Sl. No.	Name	Tel	Hin	Eng	Mat	Sci	Soc	Tot	%
1.	Anusha Priya K.	95	92	86	100	99	98	570	95.00
2.	Haritha A.	92	98	83	100	100	97	570	95.00
3.	Poornachandra Rao Ch.	94	96	83	99	96	99	567	94.50
4.	Ashraf Ali Sk.	92	90	83	100	100	97	562	93.67
5.	Nivee V.	93	89	85	99	97	94	557	92.83
6.	Vidhisha K.	97	91	85	99	87	95	554	92.33
7.	Himabindu N.	90	94	87	100	92	91	554	92.33
8.	Apoorva M.	89	83	87	100	96	95	554	92.33
9.	Subhavana K.L.	91	85	89	100	93	95	553	92.17
10.	Manoz V.	90	88	80	99	99	97	553	92.17
11.	Ashritha Lakshmi V.	91	84	89	96	98	93	551	91.83
12.	Akhila T.	93	80	89	99	98	97	551	91.83
13.	Sreeakhila Reddy U.V.	86	81	88	100	99	97	551	91.83
14.	A Viswanatha Vivek V.V.	91	90	77	100	96	97	551	91.83
15.	**Himaja M.L.**	91	98	80	94	96	92	551	91.83
16.	Meera Reddy K.S.	90	91	82	98	99	91	551	91.83
17.	Divya P.	90	83	88	98	99	92	550	91.67
18.	Nouciya Azad Sk.	93	92	85	96	98	89	548	91.33
19.	Subba Rao Sarah Chandra N.	89	84	81	100	99	95	548	91.33
20.	Roopesh Kumar P.	88	82	86	100	99	92	547	91.17
21.	Venkata Sai Saketh K.	93	84	86	100	90	94	547	91.17
22.	Karthik M.	88	82	88	98	98	93	547	91.17
23.	Venkatesh R.	92	85	85	99	92	94	547	91.17
24.	Bala Ravi Teja S.	89	80	87	100	97	92	545	90.83
25.	Sudheera K.	89	89	82	100	98	92	545	90.83
26.	Deepika K.	93	87	75	94	99	97	545	90.83
27.	Ramya Krishna T.	91	84	84	100	99	87	545	90.83
28.	Divya C.	86	84	89	98	92	96	545	90.83
29.	Prathysha B.	93	76	88	97	96	94	544	90.67
30.	Mahesh P.	89	81	83	100	95	96	544	90.67
31.	Sai Sireesha N.	96	80	83	96	96	93	544	90.67
32.	Sravanthi K.	90	84	81	99	94	96	544	90.67
33.	Sruthi K.	87	88	88	89	97	94	543	90.50
34.	Sai Sankeerth S.	90	88	80	99	94	91	542	90.33
35.	Venkata Sai Swapnika M.	94	95	74	97	93	89	542	90.33
36.	Sai Chand D.	88	84	82	98	96	94	542	90.33
37.	Lakshmi Manasa B.	90	90	76	99	91	94	540	90.00
38.	Lakshmi Tejaswi I.	86	86	82	99	91	96	540	90.00
39.	Dinusha P.	87	85	79	100	95	94	540	90.00
40.	Pragna K.	94	91	79	99	90	86	539	89.83
41.	Phanidhra Sai P.	87	96	82	100	88	86	539	89.83
42.	Bhavya Reddy M.S.	89	89	82	96	90	92	538	89.67
43.	Sai Vaishnavi K.	87	89	78	96	96	93	538	89.67
44.	Venkata Sai Kalyan G.	84	89	82	100	90	93	538	89.67
45.	Mrudula K.	87	89	81	96	98	92	538	89.67
46.	Gayathri C.	86	80	86	97	99	89	537	89.50
47.	Venkata Rajesh S.	88	79	83	100	94	93	537	89.50
48.	Siddhardha G.	93	89	77	100	91	87	537	89.50
49.	Aalochana C.	94	88	79	98	88	89	536	89.33
50.	Venkata Satyanarayana D.	92	91	81	98	88	86	536	89.33
51.	Javeed Ahamed Sk.	89	80	79	100	91	96	535	89.17
52.	Kartheeka Vaishnavi C.	87	87	82	100	86	93	535	89.17
53.	Venkata Sai Sahithi G.	94	86	83	99	80	92	534	89.00
54.	Venkata Sindhura V.	86	83	83	96	96	90	533	88.83
55.	Sai Teja K.	86	78	83	97	97	91	532	88.67
56.	Sanjana T.	91	80	84	98	91	87	531	88.50
57.	Sowmya M.	87	86	76	97	94	91	531	88.50
58.	Jeswanth Prakanth I.	88	81	82	96	88	96	530	88.33
59.	Saroj Kishan C.	89	78	79	99	91	94	530	88.33
60.	Chanran Tej T.	86	80	77	98	92	96	529	88.17
61.	Venkata Vishnu Vardhan K.	88	82	80	95	90	94	529	88.17
62.	Vyshnavi A.	90	89	78	94	86	91	528	88.00
63.	Vinay Kalyan Sriram Chandra M.	92	78	86	95	86	92	528	88.00
64.	Indoo Niharika U.	82	86	80	97	91	91	527	87.83
65.	Swathi Nishitha K.	87	88	87	99	93	93	527	87.83
66.	Sathvik Reddy B.	94	75	85	96	86	90	526	87.67
67.	Jeswanth C.	86	78	82	100	90	90	526	87.67
68.	Likitha T.	80	88	77	100	89	92	526	87.67
69.	Anil Kumar U.	91	84	74	94	93	90	526	87.67
70.	Sri Surya P.	83	85	78	98	93	89	526	87.7
71.	Nandini K.	85	81	85	96	88	90	525	87.50
72.	Ravi Teja D.	88	90	76	99	85	87	525	87.50
73.	Gayathri Priya M.	86	85	73	99	92	89	524	87.33
74.	Yasaswani V.	85	86	79	95	87	92	524	87.33
75.	Nishant B.	81	76	87	100	88	91	523	87.17
76.	Girish Kumar V.	88	78	72	99	92	94	523	87.17
77.	Sahithi S.	88	90	77	90	87	90	522	87.00
78.	Venkata Varun G.	83	76	81	94	97	90	521	86.83
79.	Alekhya V.	85	82	76	94	96	88	521	86.83
80.	Jayasrikhar Shyam K.	87	82	69	100	91	92	521	86.83
81.	Dheeraj Reddy K.	85	88	77	94	85	91	520	86.67
82.	Ramya Krishna A.	95	85	73	91	88	86	518	86.33
83.	Sai Pancha Dheeraj Reddy K.	87	84	76	100	83	88	518	86.33
84.	Sai Varaprasad A.	81	83	78	97	87	91	517	86.17
85.	Sowmya C.	88	86	78	94	95	72	513	85.50
86.	Gowthamraju M.	88	73	72	96	89	94	512	85.33
87.	Sai Geetha D.	89	78	76	93	89	86	511	85.17
88.	Karthik K.	89	82	80	86	79	94	510	85.00
89.	Priyanka V.	83	79	77	88	94	89	510	85.00
90.	Mouna B.	79	79	73	99	89	91	510	85.00
91.	**Praful Karthik Sasank T.**	89	82	64	93	89	91	508	84.67
92.	Subbarayudu B.	91	77	66	99	79	93	505	84.17
93.	Avinash C.	80	74	78	96	88	89	505	84.17
94.	Poojitha M.	81	71	84	89	90	89	504	84.00
95.	Santhosh Reddy L.	88	79	57	100	95	84	503	83.83
96.	Srujan R.	79	79	82	95	87	80	502	83.67
97.	Jaya Amulchamalyada G.	91	73	73	94	83	88	502	83.67
98.	Srinivasa Naveen M.	83	88	78	78	91	84	502	83.67
99.	Meghana J.	86	69	79	95	79	94	502	83.67
100.	Suraj P.	81	84	70	91	89	86	501	83.50
101.	Harshitha K.	69	87	78	92	88	85	499	83.17
102.	Uday Kalyan K.	78	64	79	94	86	96	497	82.83
103.	Muni Siva Krishna A.	82	86	63	96	80	89	496	82.67
104.	Vasu P.	86	70	82	93	79	82	492	82.00
105.	Rajendra Chowdary N.	79	77	68	92	87	89	492	82.00
106.	Sushmitha M.	86	77	78	91	88	72	492	82.00
107.	Rashid Khan M.	79	69	70	94	93	87	492	82.00
108.	Greeshma P.	90	79	69	87	83	84	492	82.00
109.	Bharath Kumar S.	81	55	80	95	91	89	491	81.83
110.	Hanvitha K.	85	79	63	93	79	92	491	81.83
111.	Sai Kiran M.	86	78	77	87	77	80	485	80.83
112.	Gur Raja Sekhar D.	74	68	70	85	93	95	485	80.83
113.	Mounika M.	85	71	72	82	91	83	484	80.67
114.	Himabindhu V.	71	81	71	87	85	84	479	79.83
115.	Manuja Sai Priya V.	79	86	70	86	84	73	478	79.67
116.	Sai Indraneel K.	87	70	65	97	81	75	475	79.17
117.	Rushvika K.	76	71	73	80	81	89	470	78.33
118.	Charan C.	90	83	67	75	75	80	470	78.33
119.	Sushma Reddy K.	82	86	78	74	69	80	469	78.17
120.	Jaya Sri A.	87	78	71	76	71	82	465	77.50
121.	Sindhura Y.	82	60	77	81	80	83	463	77.17
122.	Venkata Harshavardhan K.	71	68	79	89	80	75	462	77.00
123.	Spandhana Chowdary K.	85	60	72	70	83	91	461	76.83
124.	Mourya Teja N.	78	65	61	91	80	86	461	76.83
125.	Vivek G.	81	74	62	85	75	83	460	76.67
126.	**Indra Kumar Varma M.**	70	69	72	82	86	80	459	76.50
127.	**Lakshmi Tejaswani S.**	86	50	73	91	74	83	457	76.17
128.	Ramya T.	80	80	67	70	86	73	456	76.00
129.	Prabandh K.	82	76	65	80	67	85	455	75.83
130.	Bharath M.	82	77	74	76	77	67	453	75.50
131.	Satvik K.	83	75	67	81	64	80	450	75.00
132.	Nagasushmitha N.	73	63	76	68	76	92	448	74.67
133.	Sai Venkateswara Puneeth P.	75	79	70	76	69	78	447	74.50
134.	Shanmukha Ganesh Y.	76	83	67	73	66	80	445	74.17
135.	Venkata Sruthi Laya S.	83	65	73	75	73	75	444	74.00
136.	Padmasri C.	87	66	65	81	70	71	440	73.33
137.	Bhavya Rani K.	80	72	66	90	58	65	431	71.83
138.	Venkata Sai Suneel S.	87	59	62	77	72	84	431	71.83
139.	Varun D.	73	66	58	73	84	73	427	71.17
140.	Anjana K.	84	60	66	72	71	68	420	70.00
141.	Satya Siva Karthik T.	79	75	62	71	60	72	419	69.83
142.	Sreenilaya K.	78	60	72	76	63	68	417	69.50
143.	Sravani T.	58	58	66	91	61	79	413	68.83
144.	Ujawaldeep D.	75	49	66	85	64	71	410	68.33
145.	Sahara V.	78	67	59	47	81	77	409	68.17
146.	Yaswanth Raju D.	77	56	73	71	68	71	406	67.67
147.	Sudeepthi P.	66	71	76	62	59	72	406	67.67
148.	Kokila C.	60	64	54	82	75	69	404	67.33
149.	Kasyap Kavyesh M.	67	62	58	69	59	83	398	66.33
150.	Pavan Kumar Reddy P.	69	53	56	87	47	86	397	66.17
151.	Nowrnya M.	66	50	65	60	73	77	391	65.17
152.	Jeevan K.	65	38	66	81	77	68	385	64.17
153.	Dianapal N.	80	81	61	41	52	69	384	64.00
154.	Sai Siva P.	62	49	56	87	66	56	376	62.67
155.	Sharmili T.	69	50	49	63	63	60	354	59.00
156.	Dushyantha N.	72	50	51	53	56	54	336	56.83
157.	Saravanthi B.	68	55	58	47	46	59	333	55.50
158.	Sai Swaroop B.	66	23	56	61	69	51	325	54.17
159.	Aswini C.	45	40	51	54	59	67	316	52.67

2007 March SSC Result Analysis

Maths 100/100 - 28 — 90+ 109 Students

Science 100/100 - 2 — 90+ 74 Students

Social — Highest : 99 — 90+ 79 Students

Telugu — Highest : 97 — 80+ 124 Students

Hindi — Highest : 98 — 80+ 88 Students

English — Highest : 89 — 80+ 60 Students

154 : I Classes
5 : II Classes
159

100 మందికి - 500 మార్కులకు పైగా మార్కులు.

(61% విద్యార్థులకు 500 పైగా)

★ VIII to X I.I.T. Foundation Classes with LCD Projection

★ Subject Films from I Class to VII Class

School Reopens On 6th June, 07

School Timings
9.20 A.M. to 4.10 P.M only

Admission Test
3rd June, & 6th June,07
at 9 A.M.

Smt M. Beulah Grace, B.Sc., B.Ed
Head Mistress

P. Krishna Murthy M.Com.,
Principal / Correspondent

కెవిపి అండ్ కో

మొదటి పేజీ తరువ

రిటీ సంపాదించిన పి.జనార్ధనరెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి ఈ మధ్య కెవిపై ఓ విమర్శనాస్త్రాన్ని సంధించారు కానీ అది పేలకుండానే నిర్వీర్యమైపోయింది. ఏ అస్త్రశస్త్రాలకు లొంగకపోవడం కెవిపి ప్రత్యేకత అని ఆ తర్వాత వారే సరి పెట్టుకున్నట్లుంది.

ఇటీవల జరిగిన పార్టీ మూడేళ్ల పరిపాలన విజయోత్సవ సభలో కెవిపిపై విమర్శలు గుప్పించాలని అసమ్మతి వర్గం రంగం సిద్ధం చేసుకుంది. ఈ విషయాన్ని గమనించిన కెవిపి వేదికపై కనబడకుండా సభలో ఒక మూల పాత్రికేయులతో ముచ్చటిస్తూ తమాషా చూస్తుండిపోయారు.

తెలిసో తెలియకో మాజీ మంత్రి సత్యనారాయణరావు మాత్రం కెవిపిపై ఛలోక్తులు విసిరారు. కెవిపిని 'తిమ్మరుసు'గా అభివర్ణించాడు. కృష్ణ దేవరాయల వద్ద యంత్రాంగం నెరిపిన వాడు మహామంత్రి తిమ్మరుసు. ఇప్పుడు వైఎస్‌కు కూడా కెవిపి తిమ్మరుసులా సహకరిస్తున్నాడన్నది సత్యనారాయణ భావన. అయితే రాజుల కొలువులో మంత్రి ఒక్కరున్నా సరిపోతుంది. కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎందరో మంత్రులుంటారు. సలహాదారులుంటారు. వారందరినీ కాదని కెవిపిని ఒక్కడ్నే దగ్గరగా పెట్టుకొని మిగతా వారిని లెక్కచేయకపోవడం పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదని సత్యనారాయణ రావు సుతి మెత్తగా హెచ్చరించాడు. పనిలో పనిగా తిమ్మరుసుతోపాటు మరో నలుగురి సలహాలు కూడా తీసుకుంటే నీకే మంచిదని ఒక ఉచిత సలహాను కూడా ఇచ్చాడు. అయితే ఆయన మాటల్ని వైఎస్ సీరియస్‌గా తీసుకోకుండా 'జోకు'లా భావించి అర నవ్వు నవ్వేశాడు. పార్టీ వ్యవహారాల్ని నడపాల్సిన గాంధీభవన్ కార్యకలాపాలు కూడా చాలా కాలం నుంచి 'డి' బ్లాకులోనే కొనసాగుతున్నాయన్నది బహిరంగ రహస్యమే. పేరుకు పిసిసి అధ్యక్షుడు కె.కె. అయినా కార్యాచరణ అధ్యక్షుడు కెవిపీనే. పార్టీ పదవులైనా, ప్రభుత్వ పదవులైనా కె.వి.పి. కనుసన్నల్లోనే ఉంటాయన్నది ఎవరూ కాదనలేని నిజం. తాను ఇందుకు అడ్డం చెబితే తెల్లారి నుంచీ గాంధీ భవన్‌లో టీ నీళ్లు కూడా దొరకవన్న నిజం కెకెకు తెలుసు. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ అంటే కెవిపి అండ్ కో గా స్థిరపడిపోయింది. ఎవరైనా నేరుగా తనను కలిస్తే కెవిపిని కలిసి రండని ముఖ్యమంత్రి చెబుతుండటంతో చేసేది లేక ఇప్పుడు అన్ని కార్లూ 'డి' బ్లాక్ వైపుకే వస్తున్నాయి.




తొన్నవాడ కామాక్షమ్మ సేవలో దేవస్థానం పాలకవర్గం ఛైర్మన్ సన్నపురెడ్డి వేణుగోపాలరెడ్డి.

విష్ణు కన్సల్‌టెన్సీ
Opp: సాయిబాబా గుడి, NGO కాలనీ, నెల్లూరు -4
పాలాలు, ఇండ్లు,
ఇండ్ల స్థలాలు అమ్మదలచినవారు,
కొనదలచినవారు
సంప్రదించండి
వి.శ్రీనివాసులురెడ్డి,
Retd DM APSRTC
98487 79475
99484 34289

జిమ్మీరైతు
పాగతోట, నెల్లూరు - 524 001
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు
వివరములకు
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190

PEC Planet Educational Consultancy
No Donations
We Care for Ur Career
☞ మీరు కోరుకొంటున్న చిరకాలపు ప్రొఫెషనల్ కోర్సులకు పేరెన్నికగన్న విశ్వ విద్యాలయాల కాలేజీలలో చదివేందుకు "ఉచితముగా" మేము మీకు సేవలను అందిస్తాము. ఈ అవకాశాన్ని జారవిడవకండి.
☞ మేము 3 సంవత్సరాల అనుభవముతో సేవలందించుటకు మీ ముందుకొస్తున్నాము.
☞ పేరెన్నికగన్న ప్రముఖ కాలేజీలలో అడ్మిషన్ల కొరకు త్వరపడండి.
Courses
MCA, MBA, M.Sc, B-Tech, BDS, MBBS, BPT, Bio-Informatics, Bio-Technology, M.Tech, M.E, B.E... etc
Contact
Suchendra - 9966330888, Sumanth - 9399979087
Chaitanya Reddy - 099621 32302 (Chennai)
ఫ్లాట్ నెం.405, వీరజీ ప్రైడ్స్, చెరుకుపల్లి వెంకారెడ్డి కళ్యాణ మండపం వీధి, నెల్లూరు - 4. ఫోన్: 0861 - 2302088



సంస్మరణ

మాకు అత్యంత ప్రియతములు
మా అభ్యున్నతికి కారకులు
బంధు జనప్రియులు, సమతావాది

పూండ్ల చెంచురెడ్డి గారు

పరమపదించి 27.5.2007 తేదికి
19 సంవత్సరాలు నిండుతాయి

ఈ సందర్భంలో వారిని సంస్మరించుకొంటూ....

భార్య కామేశ్వరమ్మ

కుమారులు - కోడళ్లు
డా॥ పూండ్ల శ్రీనివాసులురెడ్డి - దేవసేన
పూండ్ల వెంకురెడ్డి - అరుణ

మనుమలు - మనుమరాండ్రు
సరిత, సతీష్, వినీల, షాలిని

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.